

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# నిరుద్యోగపర్వం

దేశంలో నిరుద్యోగిత పెరిగిపోతోందని నివేదికలు చెబుతున్నాయి. మొన్న డిసెంబర్ నాటికి ఈ రేటు 8.3శాతానికి ఎగబాకిందని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ'(సీఎంఐఈ) అందించిన నివేదిక ద్వారా అర్థమవుతోంది.పట్టణాల్లో నిరుద్యోగం మరింత ప్రబలుతున్నట్లు సంఖ్యలు చెబుతున్నాయి.కొన్ని నెలల పరిధిలో ఇదే అధికమని తెలుస్తోంది.పట్టణాలతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాలు కాస్త మెరుగ్గా ఉన్నాయని చెప్పవచ్చు.గతంలో కరోనా సృష్టించిన ఆర్థిక మందగమనం,ప్రపంచంలో వచ్చిన మార్పులు,ఉక్రెయిన్ –రష్యా యుద్ధం మొదలైనవి ఈ దుస్థితికి ప్రధానమైన కారణమని భావించాలి.పెరుగుతున్న ధరలు,డిమాండ్ మందగించడం,ఆర్థిక రికవరీ నెమ్మదించడం మొదలైన కారణాల వల్ల ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయన్నది చేదునిజం. నిరుద్యోగపర్వంలో రాజస్థాన్, హరియాణా,ఝూర?ండ్,బీహార్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి.ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాలు కాస్త మెరుగ్గా ఉండడం మనకు కాస్త ఆనందాన్ని ఇచ్చే అంశం.కరోనా కాలంలో లక్షలాదిమంది ఉపాధిని, ఉద్యోగాలను కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ స్థితి నుంచి సాధారణ స్థాయికి చేరుకోవాలంటే ఇంకా కొంత సమయం పట్టవచ్చునని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఉపాధి,ఉద్యోగకల్పనలో ప్రయాణం మందకొడిగా సాగడమేకాక,వినిమయం కూడా గణనీయంగా పడిపోయిందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.తయారీ రంగం ఇంకా ఊపందుకోవాల్సివుంది.ద్రవ్యోల్బణం భయాలు,సరఫరా గొలుసులోని ఇబ్బందులు తయారీ రంగంపై దుష్ప్రభావాన్ని చూపించాయి.ముడిపదార్థాల ధరలు పెరగడం,నిర్వహణ ఖర్చులు కూడా చేయిదాటిపోవడంతయారీ రంగాన్ని కుదిపేసింది.తయారీ కార్యకలాపాలుకొంత ఆందోళన కరంగా ఉన్నప్పటికీ,ఉత్పత్తి పెరుగుతోందని సంబంధిత వర్గాలు అంటున్నాయి.ఈ పరిణామాన్ని గుడ్డిలో మెల్ల అనుకోవాలి.ఇది ఇలా ఉండగా,మన దేశంలో భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యే ఉండదని మన ప్రధాని నరేంద్ర మోదీ అంటున్నారు.స్వావలంబన సాధించేందుకు ఆత్మనిర్భర్ వైపు దేశం అడుగులు వేస్తోందని ప్రధానమంత్రి గట్టిగా చెబుతున్నారు.ప్రజలంతా స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తే దేశంలోని నిరుద్యోగ సమస్య తీరుతుందని నరేంద్రమోదీ జాతికి సూచిస్తున్నారు.కాకపోతే,నిరుద్యోగం పూర్తిగా సమసిపోవాలంటేమరో పాతికేళ్ళు ఆగాలని ప్రధాని అంటున్నారు.ప్రతిపక్షాలు మాత్రం 'మేక్ ఇన్ ఇండియా'పై మండిపడుతున్నాయి.దేశం నుంచి పలు అంతర్జాతీయ వాహన తయారీ సంస్థలు నిష్క్రమించాయని,అందుకుకేంద్ర ప్రభుత్వం తీరే కారణమని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.గత ఐదేళ్లలో దాదాపు రెండుకోట్లమంది ఉద్యోగాలు కోల్పోయారని మీడియాలో వచ్చిన కథనాలే ప్రబలిన నిరుద్యోగితకుప్రత్యక్ష సాక్ష్యమని విపక్షనేతలు వాపోతున్నారు.ఉపాధిలేమితో ఉత్పాతం రాకుండా చూసుకోవడం ప్రభుత్వాల బాధ్యత.సారవంతమైన పంటభూములు,అపారమైన ఖనిజసంపద, సహజవనరులు అనేకం మనకున్నాయి.వాటిని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవడంలో మనం ఎంతో వెనకబడి ఉన్నామన్నది పచ్చినిజం.పల్లెలను ఉత్పత్తి కేంద్రాలుగా మార్చి,పరిశ్రమలను, పెట్టుబడులను ఆకర్షిస్తే గ్రామీణభారతంలోఉపాధి అవకాశాలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు..ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలోరాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా చురుకుగా ముందుకు సాగాలి.కష్టాలను అధిగమిస్తూకొత్త అవకాశాలను సృష్టించుకుంటూ,స్పృశించని రంగాల వైపు దృష్టి సారించడం, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను ఎన్నుకోవడం మొదలైనవిపరిష్కార మార్గాలు.నిరుద్యోగం శాపం కారాదు.ప్రతిభకు సానబడుతూ,అవసరాలను,ఎక్కువ డిమాండ్ ఉన్న రంగాలను గుర్తిస్తూ ముందుకు సాగడం శ్రేయస్కరం.ఉద్యోగిత,ఉపాధి పెరుగుదలలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు,వ్యక్తులు కూడా భాగస్వామ్యం కావాలి.ఏలికలు హృదయపూర్వకంగా దృష్టిపెడితే,నిరుద్యోగిత దూరమవుతుంది.యువతలో నాణ్యతా ప్రమాణాలు పెరగాలి.ఉత్పాదకతను పెంచడం ముఖ్యం.జాతి నిర్మాణంలో వారిని భాగస్వామ్యులను చేయాలి.అభివృద్ధిలో కేంద్ర –రాష్ట్ర సంబంధాలు కూడా కీలకం.రాజకీయాలకు రాష్ట్రాలను తద్వారా యువతను బలిచేయడం ధర్మం కాదు.కొత్త పరిశ్రమలు, సంస్థలు,వ్యవస్థలు నిర్మాణమయ్యే క్రమంలో రాష్ట్రాలాన్నింటికి సరియైన వాటాలు దక్కాలి. వెనుకబడిన రాష్ట్రాలకు,కష్టాల్లో ఉన్న రాష్ట్రాలకు వాటాలు పెరగాలి.అమెరికాలో ఐటీ రంగం కుదేలవుతోంది, వేలాదిమంది ఉద్యోగాలు కోల్పోతు న్నారు, ఆర్థికమాంద్యం అగ్రరాజ్యాన్ని భయపెడుతోంది.మనవాళ్లు ఎందరో అక్కడ ఉద్యోగాలు పోగొట్టుకుంటున్నారు.ప్రపంచంలో పలుదేశాల్లో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి,కొన్ని దేశాల మధ్య యుద్ధం ఇప్పటికే పెద్ద శబ్దాలు చేస్తున్నాయి.అసంతృప్తి, ఆగ్రహంలో వున్న విద్యార్థుల దెబ్బకు బంగ్లాదేశ ఏలిక అధికారాన్ని కోల్పోవడమే కాక, తన దేశం నుంచి పారిపోవాల్సివచ్చింది.యువతతో తస్మాత్ జాగ్రత్త!

# బిసిల చాంపియన్ శివశంకర్



తామే వెనకబడిన తరగతుల వారికి నాయకులమని, తోటి వారి అభ్యున్నతే తమ ఏకైక లక్ష్యమని చాలా మంది వకాలతా పుచ్చుకుని, ఎన్నికల్లో, లేదా పదవులు పొందడంలో బిసి కార్డులను ఉపయోగించుకుని, తీరా పదవులు పొందాక, లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేయడం సర్వసాధారణం. కానీ అలాకాక తాము పొందిన పదవుల ద్వారా బిసిల అభివృద్ధికి పాటుపడిన వారు బహు అరుదుగా కనిపిస్తారు. అలా బీసీల అభివృద్ధికి తోడ్పడిన వాళ్లలో పుంజాల శివ శంకర్ గారు మొదటి వరుసలో ఉంటారు.కింది స్థాయి నుంచి ఎదిగి నాయకులూ అయ్యే వారు చాల మంది ఉంటారు, కాని ఒక బలహీన వర్గాల కుటుంబంలో అది కూడా ఒక పేద కుటుంబంలో పుట్టి దేశ రాజకీయలను ఒక దశాబ్దం పాటు శాసించే స్థాయికి ఎదగటం, అది కూడా ఇందిరా గాంధీ లాంటి శక్తిశాలికి కుడి భుజంలాగా ఉండటం, ఇందిర, రాజీవ్ అధికార నివాసాలకు పక్కనే ఎప్పటికీ ఇల్లు ఉండటం ఒక్క శివశంకర్ కే సాధ్యమైంది. బలహీన వర్గాల నాయకుడిగా పేరున్న శివశంకర్ తెలంగాణ మూన్నూరు కాపు కులానికి చెందిన నాయకుడు. 1929, ఆగస్టు 10న హైదరాబాద్ సమీపంలో నిమామిడి పల్లిలో ఆయన జన్మించారు. శివశంకర్ మెట్రిక్యులేషన్ వరకు హైదరాబాద్ లో చదివి ఆ తర్వాత చదువుకు ఇంట్లో ఇబ్బందులు ఏర్పడడముతో తన అన్నతో కలిసి పంజాబ్ కు వెళ్లి, కూలి పనులు చేస్తూ కొన్ని సందర్భాలలో తిండిలేక మజ్జిగ తాగుతూ, పల్లీలు తింటూ చదువుకుంటూ అమృత్ సర్ హిందూ కాలేజీ నుండి బీ.ఏ.పూర్తి చేశారు. తర్వాత ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎల్ ఎల్ బి పూర్తి చేశారు. న్యాయ శాస్త్రాల్లో, ఇంగ్లీష్ భాషలో మంచి పట్టుగల శివశంకర్ హైదరాబాద్ లో న్యాయవాదిగా ప్రాక్టీసును ప్రారంభించి పేదల బడుగు బలహీన వర్గాల కేసులను ఉచితంగా కోర్టులలో వాదించేవారు. మంచి సమర్థుడైన న్యాయవాదిగా పేరు తెచ్చుకొని సిటీ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యదర్శిగా, 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 1972లో ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన తరగతులకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఆ తర్వాత అనంతరామన్ కమిషన్ ప్రభుత్వానికి సూచనలు చేస్తూ బీసీ కులాలకు 30% రిజర్వేషన్లు ప్రతిపాదించింది. దీనిపై ఏపీ హైకోర్టులో 110 రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి, అప్పుడు బీసీలకు 30% రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు తీర్పునివ్వగా... నాటి జేఏసి తరపున శివశంకర్ సొంత ఖర్చుతో 18 నెలలు ఢిల్లీలో ఉండి సుప్రీం కోర్టులో బీసీ రిజర్వేషన్లను గెలిపించుకొని తిరిగి వచ్చారు. 1974 నాటికి చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ జడ్జిస్థాయికి ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ లోని న్యాయ వ్యవస్థలో ఒకే కులానికి చెందినవారు ఆధిపత్యం వహిస్తూ సీనియారిటి ప్యానల్ లో మిగతా వారిని పరిగణన లోకి తీసుకోక పోవడం గమనించి తను ప్రభుత్వ న్యాయమూర్తి పరిధిలో పేదల బడుగు బలహీన వర్గాల తరపున పోరాటం చేయలేక పోతున్నానని ఏకంగా ఉద్యోగానికి రాజీనామా చేశారు. చదువు కోవడమంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించడము సమాజాన్ని పట్టించు కోకుండా వ్యక్తిగత ఎదుగుదలే ముఖ్యంగా భావించే నేటి తరానికి సమాజం కోసం హై కోర్ట్ జడ్జి స్థాయి ఉద్యోగాన్ని వదులుకోవడము ఆయన చిత్తశుద్ధికి, త్యాగ నిరతికి నిదర్శనం.హై కోర్టు జడ్జిగా రాజీనామా చేసి హైకోర్టు, సుప్రీం కోర్టులల్లో న్యాయ వాదిగా ప్రాక్టీసు చేస్తూ అన్ని వర్గాలకి సామాజిక న్యాయం విషయములో అధ్యయనం చేస్తుండే వారు.ఆయన మొదటి సారి గా 1977 లో ఇందిరా గాంధీని కలుసుకున్నా తమ అపార న్యాయ విజ్ఞానంతో ఆమె మనసు చూరగొనడమే కాకుండా అతితక్కువ కాలంలో ఆమెకు అత్యంత సన్నిహితుడయ్యారు. 1974–75లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. 1977 లో ఎమర్జెన్సీ తర్వాత ఆయన ఇందిగా గాంధీకి న్యాయవాదిగా కూడా ఉన్నారు. 1979లో సికిందరాబాద్ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. ఆ నియోజకవర్గం నుంచి 1980 లో రెండో సారి ఎన్నికయ్యారు. 1981లో ఇందిరాగాంది మంత్రివర్గంలో చాలా కీలకమయిన నాయకుడిగా ఉన్నారు. 1985లో శివశంకర్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1993 దాకా రాజ్యసభలోనే కొనసాగారు. ఈ మధ్యలో ఆయన విదేశీ వ్యవహారాల శాఖ, మానవ వనరుల శాఖ మంత్రిగా పనిచేశారు. కొద్ది రోజులు ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ గా కూడా పనిచేశారు. 1988–89 లో రాజ్యసభ కాంగ్రెస్ పక్ష నాయకుడి గా ఉన్నారు. తర్వాత సిక్కిం, కేరళ వర్నర్ గా నియమితులయ్యారు. 1998లో తెనాలి నుంచి లోక్ సభ కు పోటీచేసి గెలుపొందారు. ప్రధాని నివాసానికి దగ్గరలో 5, సఫ్దర్ జంగ్ లేన్ బంగళాను ఆయన కేటాయించా రు. ఇంధన శాఖను నిర్వహించిన సమయంలో, రాజకీయ జోక్య ం లేకుండా, పెట్రోలు బంకులు, గ్యాస్ ఏజెన్సీల కేటాయిం పులను క్రమబద్ధీకరించారు. మానవ వనరుల శాఖ మంత్రిగా కేంద్రీయ విద్యాలయాల విస్తరణకు కృషి చేశారు. ఇందిరాగాంధి మరణానంతరం రాజీవ్ గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావ డానికి ముఖ్య పాత్ర పోషించిన శివశంకర్ మెదక్ (గతములో ఇందిరాగాంధి గెలిచిన స్థానం) నుండి లోక్ సభకు పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడముతో 1985 నుండి 1993 వరకు గుజరాత్ నుండి రాజ్యసభకు ఎన్నికై కేంద్ర వాణిజ్య శాఖామంత్రిగా 1985 లో ,1986 లో విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖనూ నిర్వహించారు. ఏ సభలో సభ్యత్వం లేని రోజులలో కూడా ఆయనకు ప్రధాని నివాసంతో విడదీయని సంబంధాలు ఉండేవి. అందుకే సఫ్దర్ జంగ్ లేన్ నివాసం చాలాకాలం కొనసాగింది. ఇందిర, రాజీవ్ కాలంలో అన్ని కీలకమయిన పార్టీ, ప్రభుత్వ నిర్ణయాలలో ఆయన పాత్ర వుండేది.రాజీవ్ హాయంలో చాలా కీలకమయిన నిర్ణయాలెన్నో తీసుకున్నా సరే ఆయన పనితీరు ఎపుడూ వివాదాస్పదం కాలేదు. ఆయన కూడా ఎపుడూ వార్తలక్కే ప్రయత్నం చేయలేదు. రాజీవ్ దూతగా ఆయన నేపాల్, బంగ్లాదేశ్ లను సందర్శించి ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పడంలో ప్రధానికి బాగా సహకరించే వారని ఆయన మిత్రులు చెబుతారు. పంజాబ్ ఒప్పందంలో కూడా శివశంకర్ కీలక ప్రాత పోషించారని చెబుతారు. కాంగ్రెస్ లో సరైన గుర్తింపు లేక, స్వార్థ రాజకీయాలకు తట్టుకోలేక2004 లో ఆయన కాంగ్రెస్ ను వదిలేశారు. 2017 ఫిబ్రవరి 27న ఆయన మరణించారు.శివశంకర్ జీవితాంతం అంబేద్కర్ , పూలే ఆదర్శంగా, ఆ మహా నాయకుల కాన్సెప్ట్ మీద పని చేశారు. జ్యుడీషియల్ తో సహ అన్నీ రంగాల్లో దళితులకు ప్రాతినిధ్యం ఉండాలని శివ శంకర్ కోరుకునే వారు. ఇందిరా గాంధీ పక్షాన కేసులను వాదించి, ఆమెకు అత్యంత సన్నిహితులుగా ఉండేవారు. రాజీవ్ గాంధీ హాయంలో ప్రభుత్వంలో ప్రధాని తర్వాత చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి శివశంకరే. నేడు, పి శివ శంకర్ ప్రధానమంత్రి తర్వాత దేశములో అత్యంత శక్తివంతమ్మెన వ్యక్తి"1986 నాటికి ఇండియా టుడే పత్రిక రాసిన కథనాని బట్టి శివశంకర్ పలుకుబడి ఏ పాటిదో చెప్పకనే చెపుతుంది.

# అన్న ఎన్టీఆర్ ఎక్కువ టేకులు తీసుకున్న సినిమా ఏంటో తెలుసా..?



విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా పేరు తెచ్చుకున్నారు ఎన్టీఆర్. ఆయన ఏ సినిమా నటించిన సింగిల్ టేక్ తోనే సరి పెట్టేస్తారు. ఆయన సినీ కెరీర్లో ఎన్నో పాత్రలను వేశారు. పౌరాణిక పాత్రలతో పాటలు సాంఘిక పాత్రల్లో నటించి అఖిల తెలుగు జనాల మదిలో నిలిచిపోయారు. ఆయన చనిపోయి ఎన్నో ఏళ్ళు అవుతున్నా ఇప్పటికీ చాలా ఇండ్లల్లో ఎన్టీఆర్ కృష్ణుడు, రాముడు వేషధారణతో ఉన్న ఫోటోలు గోడకు వ్రేలాడుతూ కనిపిస్తూ ఉన్నాయి. అంతే ఆయన ఆ పాత్రల్లో అలా జీవించేశారు.ముఖ్యంగా అన్న ఎన్టీఆర్ ఏ పాత్ర వేసినా అటు నిర్మాత ఇటు డైరెక్టర్ ఇద్దరు సంతృప్తి చెందేవారు. ఒకటికి మించి ఎక్కువ టేక్ లు తీసుకుంటే ఆయన అవమానంగా ఫీల్ అయ్యే వారంట. అంతే కాదు ఇలా చేస్తే నిర్మాతకు ఎంతో నష్టం వస్తుంది సమయం వృధా అవుతుందనీ తన తోటివారితో చెప్పేవారట. విషయంలోనే కాదు పౌరాణిక పాత్రలు నటించాల్సి వచ్చినప్పుడు సాధారణంగా ఒకటికి రెండు సార్లు తీసుకుంటారు.ఆ గెటప్ వేరేగా ఉంటుంది పదాల ఉచ్ఛరణ డబ్బింగ్కు అనుగుణంగా ఉండాలి. పౌరాణికమైన, సాంఘికమైన ఏదైనా ఒకే ఒక్క టేకుతో చాలా అద్భుతంగా చేసేవారు. ఆయనే ఆయా వేషాలు కూడా స్వయంగా వేసుకునే వారట. మేకప్ మ్యాన్ వచ్చి మనల్ని కూర్చోబెట్టి వేషం వేయాలంటే టైం వేస్ట్ తమ్ముడు.. అని ఆయనే ముందుగా లొకేషన్ బ్రదర్ స్టూడియోకు వచ్చి షెడ్యూల్ ప్రకారం మేకప్ వేసుకునే వారట.ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఎన్టీఆర్ ఒక వేషం చేయాల్సి వచ్చినప్పుడు ఒకటి కాదు ఏకంగా ఆరు ఏడు టేకులు తీసుకున్న సందర్భం వచ్చిందట. గుమ్మడి రాసుకున్న పుస్తకంలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. ఆ సినిమా నర్తనశాల.నర్తనశాల సినిమాలో ఎన్టీఆర్ అర్జునుడుగా, బృహన్నలగా నటించారు. అర్జునుడుగా వేయాల్సి వచ్చినప్పుడు ఆయన ఇబ్బంది పడలేదు. కానీ బృహన్నలగా ఆయన వేషం వేసినప్పుడు పూర్తిగా నడక ఆహారం అన్ని మారిపోతాయి. దీనిని సూట్ చేయాల్సిన సమయంలో మాత్రం అన్నగారు ఒకటికి రెండు సార్లు చెక్ తీసుకుని జాగ్రత్తగా చేశారని గుమ్మడి పేర్కొన్నారు.అన్నగారు జాగ్రత్తలే ఆ పాత్రకు జీవం పోశాయి.

# బంగ్లా హింసాకాండలో హిదువులు బలిపశువులు ..!

దేశ విభజన గాయాలు ఇంకా వెన్నాడుతూనే ఉన్నాయి. దేశం ముక్కలయినా..హిందువులకు రక్షణ లేకుండా పోయింది. తాజాగా బంగ్లాదేశ్ ఘటనలు తీవ్ర వేదనను మిగిల్చాయి. రిజర్వేషన్ల ఆందోళన కాస్తా హిందువుల ఊచకోతకు కారణమయ్యిందన్న వార్తలు ఆందోళ కలిగిస్తున్నాయి. అక్కడ జరిగిన హింసా కాండకు సంబంధించిన వీడియోలు గగుర్పొడిచే విధంగా ఉన్నాయి. పనిగ్గటుకుని, వెంటాడి హిందువులను ఊచకోతలకు గురి చేశారు. ఉరేశారు. కాళూచేతులు కట్టేసి క్రూరంగా హింసించి చంపిన వీడియోలు భయోత్పాతాన్ని కలిగిస్తున్నాయి.పాకిస్థాన్ ఏర్పడినప్పుడు సైతం ఇదే రకంగా అక్కడ ఉంటున్న హిందువు లను ఊచకోతకు గురిచేశారు. భారత్ నుంచి రైళ్లల్లో ప్రయాణికులు వెళితే పాక్ భూభాగం నుంచి వచ్చిన రైళ్లల్లోశవాల గుట్టలు వచ్చాయి. అఫ్ఘాన్లో కూడా ఇటీవల తాలిబన్ల వశం అయ్యాక హిందువులను ఊచకోతకు గురిచేశారు. బతుకు జీవుడా అంటూ ఎంతోమంది భారత్కు పారిపోయి వచ్చారు. భారత్లో ఏ చిన్న సంఘటన జరిగినా అరిచి గీపెట్టే ప్రతిపక్షాలు ఇప్పుడు బంగ్లాలో జరుగుతున్న ఊచకోతలపై నోరు మెదపడం లేదు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ ఈ ఘటనలపై చర్చించి, గట్టి హెచ్చరికలు చేయాల్సిన పాలకులు కూడా మిన్నకుండిపోయారు. ప్రపంచంలో ఎక్కడ ఏమి జరిగినా హిందువులు బలవుతున్నారు. నిజానికి ఇవాళ బంగ్లా ఇలా ఉందంటే దానికి భారత్ కారణం. ఆ దేశానికి స్వాతంత్ర్యం ఇప్పించిన ఘన భారత్‌ది. ఆనాడు ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా పోరాడి, బంగ్లాను విముక్తం చేసిన ఘనత భారత్‌ది. కానీ ఆ కృతజ్ఞత లేకుండా అక్కడి మెజార్టీ ప్రజలు మైనార్టీ హిందువులను ఊచకోతలకు గురి చేశారు. ఇళ్లను లూటీ చేశారు. ఆలయాలు ధ్వసం చేశారు. ఇది ఇప్పటికిప్పుడు జరిగింది కాదు. ఆదినుంచీ అక్కడ ఇదే జరుగుతోంది. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చిన ఉగ్రమూకలు..హిందువులను ఊచకోతకు గురి చేస్తున్నా పట్టించుకోక పోవడం దారుణం. అక్కడి పాలకులు కూడా నోరు మెదపడం లేదు. తాజాగా ఈ ఘటనలపై హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ సోషల్ మీడియాలో స్పందన చూపారు. అక్కడి మైనార్టీలపై దాడులను ఖండించారు. విపక్ష నేత రాహుల్ సహా, అఖిలేశ్ యాదవ్ తదితర నేతలు నోరుమెదపడం లేదు. ప్రధాని మోడీ కూడా కనీసం పార్లమెంటులో ప్రకటన చేయడం లేదు. పారిపోయి వచ్చిన హసీనాకు మాత్రం ఆశ్రయం కల్పించారు. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయిన తర్వాత చెలరేగిన హింసలో 232 మంది ప్రాణాలు కోల్పోయారనీ,జులై రెండోవారం నుంచి చూస్తే మొత్తం మృతుల సంఖ్య 560 ఉంటుందని మీడియా నివేదిక ఒకటి వెలువడింది. దోపిడీలు, లూటీలు జరగవచ్చనే ఆందోళనతో బంగ్లాదేశ్ వాసులకు కంటినిండా నిద్ర కరవయ్యింది. ఏటీఎంలలో, బ్యాంకుల్లో నగదు లభ్యం కావట్లేదు. బంగ్లాదేశ్‌లో హింసకు తెరపడాలని అమెరికా కాంగ్రెస్‌లో భారతీయ అమెరికన్ సభ్యులు– రో ఖన్నా, రాజా కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీలపై దాడుల్ని పలువురు ప్రముఖులు ఖండించారు. ఆ దేశంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధమని అమెరికా ప్రకటించింది. నిజానికి అక్కడ హిందువుల ఊచకోతపై పార్లమెంటులో చర్చించాల్సిన అవసరం ఉంది. బంగ్లాకు కూడా గట్టి హెచ్చరికలను పంపాలి. అధికార పగ్గాలు చేపట్టిన నోబెల్ గ్రహీత యూనస్ మైనార్టీ హిందువుల రక్షణకు పూనుకోవాలి. ఈ మేరకు అతని నుండి హామీని పొందగలగాలి. అక్కడి పరిస్థితిపై భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తో బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీ గురువారం ఫోన్‌లో చర్చించారు. శరణార్థుల ముసుగులో జిహాదీలెవరూ భారత్‌లోకి రాకుండా చూడాలని, హిందువులకు ఆ దేశంలో రక్షణ కల్పించాలని విశ్వహిందూ పరిషత్ విజ్ఞప్తిచేసింది. బంగ్లాదేశ్ సరిహద్దు వద్ద కాపలాకు సైన్యంతో కలిసి పనిచేయడానికి వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు సిద్ధమని తెలిపింది. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడుల్ని ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. ఆ ఘటనలు ఆందోళనకరమని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అక్కడ శాంతి భద్రతల పునరుద్ధరణకు తాత్కాలిక ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

# కుప్పుస్వామి చౌదరి-కొప్పరపు కవుల గొప్ప బంధం





జాగర్లమూడి కుప్పుస్వామిచౌదరిగారు–కొప్పరపు కవుల మధ్య పెనవేసుకున్న బంధం చాలా గొప్పది.ఒక్కమాటలో చెప్పాలంటే? కొప్పరపు కవులు కుప్పుస్వామివారింటి మనుషులు. ఎన్నో అవధాన,ఆశుకవితా ప్రదర్శనలు కుప్పుస్వామివారి ఇంట్లోనే జరిగేవి.కారంచేడు,చీరాల మొదలైన ఆ గ్రామాలలో కొప్పరపు కవుల సభలు కుప్పలుగా జరిగేవి.ఈ అనుబంధ చిహ్నంగా,కుప్పుస్వామిగారి తల్లి రంగమ్మగారికి అంకితమిస్తూ కొప్పరపు కవులు 'కుశలవ' కావ్యం రాశారు. రంగమ్మగారు గొప్ప మనిషి.ఆమె సద్గుణాల రాశి.ఆ సాధ్విని మనసులో నిలుపుకొని,ఆ కావ్యానికి 'సాధ్వీ మాహాత్మ్యం'అనే పేరు పెట్టారు.ఇది వందల పద్యాల కావ్య రాజం.కావ్య ప్రారంభంలో రాసిన అంకిత పద్యాలలో జాగర్లమూడి – యార్లగడ్డవారి వంశఖ్యాతి గురించి, కారంచేడు గొప్పతనం గురించి, కుప్పు స్వామిగారి గురించి,వారి తల్లిగారు యార్లగడ్డ రంగమ్మగారి గురించి వర్ణిస్తూ ఎన్నో విశేషాలు తెలిపారు.'చౌదరి' అనే మాట ఎలా వచ్చిందో కూడా వివరించారు.ఈ కావ్యంలోని ఈ పద్యాల ద్వారా ఎంతో చరిత్ర అక్షరబద్ధమైంది.కొన్ని పద్యాలు: చౌదరిగారిపై చెప్పినది: క్రోధించి చూచెనా కొండంత వాడేని బెండం తవాడు కాకుండ బోదు,కరుణ వీక్షించెనా పరమ దరిద్రుడే నుత్తమర్ణుండు కాకుండ బోదు మైత్రినాశించెనా మండలే శ్వరుడైన నుత్తమాప్తుండు కాకుండ బోదు ధర్మంబు తెల్పెనా ధర్మాధికారియౌ దండియు శిరమూపకుండ బోదు అంచు సములును అసములు అధిపతులును ప్రజలు వచియింప దశది శా భాగ వినుత యోగ పురుషుండునై త్యాగి,భోగి యగుచు చౌద రయ యొప్పె బుధులు పెల్లాదరింపచౌదరిగారి తల్లి రంగ మ్మగారిపై చెప్పిన పద్యం:కోడంద్ర వార్త లేవాడ వచ్చినను గానిరంగమ్మ పేరింత రాకపోదు పెట్టుబళ్ళు వచించు పట్టున యేయింట రంగమ్మ పేరింత రాకపోదు పతిదేవతాత్వంబు పల్కరించెడు వేళ రంగమ్మ పేరింత రాకపోదు గుణవతీమణుల పేర్కొనెడు సంసత్తుల రంగమ్మ పేరింత రాకపోదు /పుట్టినింటికి మరియును మెట్టినింటి కిట్టి కీరితి కొల్పిన యిందుముఖుల గంటిమే యింతకని మచ్చెకంటులెల్ల పొగడ రంగమ్మ కాపురంబును యొనర్చె.

**-మాశర్మ, కొప్పరపు కవుల మనుమడు**

**(జాగర్లమూడి కుప్పుస్వామిచౌదరి విగ్రహం కారంచేడులో నేడు ఆవిష్కరణ సందర్భంగా )**

# కృష్ణానది వరద నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే గద్దె



**విజయవాడ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** వర్షాల కారణంగా ఎగువ నుంచి కృష్ణానదిలోకి వచ్చిన వరద నీటిని శుక్రవారం ఉదయం 21వ డివిజన్ పాత పోలీసు స్టేషన్ రోడ్డు చివర ఉన్న పుష్కర ఘాట్ సమీపంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కార్పొరేషన్, ఇరిగేషన్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ వెంబడి వరద తీవ్రతతో ఊట వచ్చి చుట్టు ప్రక్కల ఉన్న కొన్ని ఇళ్ళల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే చుట్ట ప్రక్కల వారు వాడుకునే మురుగునీరు చెత్తా చెదారంతో నిండిపోయి పడుగులా ఏర్పడిందని, దాంతో దుర్గంధం వస్తుందని తెలిపారు. వరద తీవ్రతతో వచ్చిన ఊట నీరును మోటార్లు పెట్టించి తిరిగి కృష్ణాదిలోకి మళ్ళించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులు, కార్పొరేషన్ అధికారులకు గద్దె రామమోహన్ కోరారు. అందరి సహకారంతో వ్యాధుల నియంత్రణ కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక పరిశరాల శుభ్రత, దోమల నియంత్రణ ద్వారా వ్యాధుల పెరుగుదలను అరికట్టేందుకు ఫ్రైడే - డ్రై డే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ప్రజలు, అధికారుల సహకారంతో ఇటువంటి కార్యక్రమాల చేపట్టి వ్యాధుల తీవ్రతను తగ్గించవచ్చాన్నారు. గతంలో 2014-19 తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదే విధంగా దోమలపై దండ యాత్ర పేరుతో దోమల నియంత్రణకు కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ప్రజారోగ్యంపై చంద్రబాబు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిపర్తి నామేశ్వరరావు, కేశనం భావన్నారాయణ, కొవ్వూరి కిరణ్, ఓడుగు దుర్గా ప్రసాద్, మోపిదేవి మోహన్ ప్రసాద్, చెక్కా జానీ, మోపిదేవి కొండ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జయినిలో ఒకేసారి 1,500 మంది భక్తులు దమ్రు ఆడి గిన్నిస్ రికార్డు సృష్టించారు





**విజయవాడ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా ఉజ్జయినిలోని శక్తి పథ్ మహాకాల్ లోక్ వద్ద 1,500 మంది భక్తులు ఏకకాలంలో దమ్రు వాయించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ సహకారంతో శ్రీ మహాకాళేశ్వర్ ఆలయ నిర్వహణ కమిటీ సోమవారం ఉదయం 11.30 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ అసాధారణ ప్రయత్నాన్ని గుర్తించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వేదికపై అధికారిక ప్రకటన చేసింది. ఈ చారిత్రాత్మక విజయానికి అన్ని ప్రమాణాలను చేరుకునేలా ప్రపంచ రికార్డ్ కన్సల్టెంట్ నిశ్చల్ బరోట్ ఈ రికార్డు ప్రయత్నాన్ని రూపొందించి అమలు చేశారు. పరమశివుడు సృష్టించినట్లు విశ్వసించబడే దమ్రు అనే ప్రసిద్ధ వాయిద్యం, విశ్వాన్ని సృష్టించిందని మరియు నియంత్రించిందని చెప్పబడే ఆధ్యాత్మిక శబ్దాలను ఉత్పత్తి చేయడానికి ప్రసిద్ధి చెందింది. ఈ పవిత్ర వాయిద్యాన్ని సామూహికంగా వాయించడం ఈ కార్యక్రమానికి లోతైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను జోడించింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ ఉమేష్ నాథ్ జీ మహరాజ్, ఎంపీ అనిల్ ఫిరోజియా, ఉజ్జయిని ఉత్తర ఎమ్మెల్యే అనిల్ కలుహెడా, ఘటియా ఎమ్మెల్యే సతీష్ మాలవీయ, ఉజ్జయిని మేయర్ ముఖేష్ తత్వాల్, ఉజ్జయిని మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కళావతి యాదవ్, మున్సిపల్ జిల్లా చైర్మన్ వివేక్ జోషి, ఉజ్జయిని నార్త్ లెజిస్లేటివ్ అసెంబ్లీ కన్వీనర్ జగదీష్ పంచాల్ తదితరులు పాల్గొన్నారు. రికార్డు సృష్టించిన ఈ కార్యక్రమం ఉజ్జయిని యొక్క సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక వారసత్వాన్ని హైలైట్ చేయడమే కాకుండా భక్తి మరియు సంప్రదాయం యొక్క సామూహిక వ్యక్తీకరణ కోసం సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చింది.

## అద్భుతమైన మాన్‌సూన్ ఆఫర్లను ప్రకటించిన గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్

**ఎబ్లు ఫియో × మరియు ఎబ్లు ఫియోపై 10,000 తగ్గింపు అందించబడింది**

**ఈ ఆఫర్ 31 ఆగస్టు 2024 వరకు చెల్లుబాటు అవుతుంది**

**ఎబ్లు ఫియో దాని అధికారిక ప్రారంభానికి ముందు 500కు పైగా బుకింగ్‌లను సంపాదించింది**




**విజయవాడ, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, ఎబ్లు ఫియో శ్రేణి ఎలక్ట్రిక్ 2 మరియు 3-వీలర్ల తయారీదారులు, ఈరోజు దాని EV టూ-వీలర్ శ్రేణి, ఎబ్లు ఫియో మరియు ఎబ్లు ఫియోపై ప్రత్యేక మాన్‌సూన్ ఆఫర్‌ను ప్రకటించింది. దాని ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలైన ఎబ్లు ఫియో X ఎబ్లు ఫియోల అసలు ధర 99,999 ఎక్స్-షోరూమ్, కానీ ఇప్పుడు కేవలం 89,999 ఎక్స్-షోరూమ్ వద్ద అందిస్తుంది. దీనితో కస్టమర్లు ఇప్పుడు 10,000 ప్రత్యేక తగ్గింపును పొందవచ్చు. ఈ ఆఫర్ గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, మిస్టర్ హైదర్ అలీ ఖాన్, డైరెక్టర్, గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ఇలా అన్నారు, "గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్‌లో, మా కస్టమర్‌లకు స్థిరమైన మరియు వినూత్నమైన మొబిలిటీ సొల్యూషన్‌లను అందించడమే మా నిబద్ధత. ఎబ్లు ఫియో మరియు ఎబ్లు ఫియో X పై మాన్‌సూన్ ఆఫర్‌తో, మేము మా ఉత్పత్తులను మరింత సరసమైనదిగా చేయడమే కాకుండా ఎక్కువ మంది ఎలక్ట్రిక్ ను స్వీకరించేలా ప్రోత్సహిస్తున్నాము. ఈ చొరవ పచ్చటి భవిష్యత్తు వైపు ఒక అడుగు మరియు పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహించే మా దృష్టికి అనుగుణంగా ఉంటుంది."ఈ పరిమిత-సమయ ఆఫర్ పర్యావరణ అనుకూల ప్రయాణాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మరియు విస్తృత ప్రేక్షకులకు అందుబాటులో ఉండేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎబ్లు ఫియో మరియు ఎబ్లు ఫియో Xలు అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉన్నాయి, వీటిలో దీర్ఘకాలం ఉండే బ్యాటరీలు, సమర్థవంతమైన మోటార్లు మరియు మొత్తం రైడింగ్ అనుభవాన్ని మెరుగుపరిచే స్మార్ట్ ఫీచర్లు ఉన్నాయి. ఈ మోడల్‌లు అన్ని వయస్సుల వర్గాల ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి రూపొందించబడ్డాయి, సౌలభ్యం, పనితీరు మరియు స్థిరత్వం యొక్క సజావు సమ్మేళనాన్ని అందిస్తాయి.

# మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన ఫ్యాన్స్





**గవర్నర్‌పేట, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** సూపర్‌స్టార్ ప్రిన్స్ మహేష్‌బాబు పుట్టిన రోజు సందర్భంగా లెనిన్ సెంటర్‌లోని ఓం శ్రీ షిర్డినాగ సాయి బాబా, నాగమాన సాదేవి మందిరంలో శుక్రవారం అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలిండియా సూపర్ స్టార్ కృష్ణ, మహేష్‌బాబు ఫ్యాన్స్ రాష్ట్ర అధ్య క్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో అభిమానులు మహేష్బాబు పేరున సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ను సుధాస్వామి కట్ చేసి సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంచారు. మహిళలకు క్యారేజి బాక్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహేష్‌బాబు అభిమానులు విజయ్, శ్రీరాజు, ధనుంజయ, సాయి, కోటయ్య, టైలర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా హితమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్



**విజయవాడ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** ప్రజా హితమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ కృషి చేస్తోందని ఆ సంస్థ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎన్. రాంబాబు నాయుడు అన్నారు. గాంధీనగర్ కందుకూరి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సంస్థ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్. రాంబాబు నాయుడు, ఉపాధ్యక్షులుగా వల్లూరు లత, ఎ. రవితేజ, కె. వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా డి. దీనబంధు, కోశాధికారిగా వై. సురేష్ బాబు, సహాయ కార్యదర్శులుగా డి. ఆశాజ్యోతి, పి.వి.ఎస్.ఎన్. ప్రసాద్, ఎం. రాజేంద్రప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జి. రవికుమార్, గంగవరపు ప్రదీప్ దాస్, వై. సత్యేంద్ర రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్. రాంబాబు నాయుడు మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీజీ భావాలకు ప్రతిబింబంగా, ప్రేమైక జీవన విధానంతో అఖండ భారతావనిలో శాంతి ఫరిడ విల్లాలన్నదే లక్ష్యంతో, గాంధీజీ పిలుపు మేరకు ఆచార్య వినోభావే సర్వసేవా సంఘ్, అఖిల భారత సర్వోదయ మండల్ లను ప్రారంభించారని అన్నారు. ఎన్నో త్యాగాలతో సంపాదించుకున్న సర్వ స్వాతంత్ర్యాన్ని భారతీయు లందరూ తమ స్వరాజ్యంగా ధరించుకొని, దీని యొక్క స్వేచ్ఛా ఫలాలను అందరూ సమానంగా అనుభవించాలన్న ఏకైక లక్ష్యంతో సర్వ సేవా సంఘ్ అనుబంధ సంస్థగా ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ ఏర్పాటైందని తెలిపారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రజాహితం కోసం ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ పనిచేస్తుందని వెల్లడించారు. నూతన కమిటీ కమిటీ తన ముందున్న లక్ష్యాలను ఛేదించుకుంటూ, ఆచార్య వినోభావే ప్రారంభించిన భూదాన్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని సర్వ సేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ మహ్మద్ హుస్సేన్ ఫరీద్ షేక్ తెలిపారు. తెలంగాణ సర్వోదయ్ మండల్ ప్రెసిడెంట్ ఆర్. శంకర్ నాయక్ మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు, నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నూతన కార్యవర్గ సభ్యులు, ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు అమ్మ ఉచిత వైద్యశిబిరం



**విజయవాడ, ఆగస్టు 9** ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ దత్తత తీసుకున్న మొఘల్రాజపురంలోని బోయపాటి శివరామ కృష్ణయ్య మున్సిపల్ కార్పొరేషన్ స్కూలులో ఉచిత వైద్య శిబిరాన్ని విజయ వాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు శుక్రవారం ప్రారంభించారు. అమ్మ సంస్థ సామాజికసేవను ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె కొనియా డారు. విద్యార్థులకు చదువులతో పాటు మంచి ఆరోగ్యం అవసరమని ఆయనన్నారు. ఎన్.ఆర్. ఐ. మెడికల్ అకాడమీ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధనరావు, శాఖాధిపతి ప్రొఫెసర్ శ్రీమతి లక్ష్మి చౌదరి ఈ మెడికల్ క్యాంపు నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి చెవి, ముక్కు, గొంతు, నేత్ర, చర్మ, గైనిక్, జనరల్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, కోశాధికారి అన్నే శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షులు బొబ్బా నారాయణరావు, యార్లగడ్డ సబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేద్దాం.. పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి చేద్దాం..




**హిందూపురం ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేసి పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి చేద్దామని, దీనికోసం క్షేత్రస్థాయిలో పనిచేసే సచివాలయ కార్యదర్శులు ముఖ్య పాత్ర పోషించాలని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఆయా వార్డు కౌన్సిలర్లతో కలిసి శ్రీనివాసరావు మున్సిపల్ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో వార్డుల వారిగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణం అన్ని విధాల అభివృద్ధి జరగాలంటే పాలకులు అధికారులు సైతం సమన్వయంతో సమన్వయంతో పని చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా పురపాలక సంఘ వ్యాప్తంగా పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో శానిటేషన్ సెక్రటరీలు విధులు నిర్వహిస్తున్నప్పటికీ పారిశుధ్య నిర్వహణ మెరుగు పడడం లేదన్నారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలు కేటాయించిన వార్డులలో సమయపాలన పాటిస్తూ చెత్తను సేకరించాలన్నారు. అలా కాకుండా ఒక రోజు ఉదయం, మరొక రోజు మధ్యాహ్నాం వార్డులో వాహనాలు తీసుకువెళ్తే, ఇంట్లో ఉన్న చెత్తను గృహాల వారు మురుగు కాలువల్లో పడేస్తున్నారు, వీరందరికీ అవగాహన కల్పించి, ఒక వీధికి ఏదైతే సమయం నిర్ణయిస్తారో ప్రతిరోజు అదే సమయంలో వెళ్లి చెత్తను సేకరించాలన్నారు. వాణిజ్య సముదాయ ప్రాంతాలలో ఉన్న దుకాణాల నిర్వహకులు, వారి దుకాణాలలో నుంచి లభ్యమయ్యే చెత్తను మురుగు కాలువలు వేస్తున్నారు.

## పోషకాహార బిస్కెట్ 'సూపర్ ఎగ్, మిల్క్' బిస్కెట్‌ను విడుదల చేసిన ఐటిసి సన్‌ఫీస్ట్




**నెల్లూరు, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** పోషకాహారాన్ని అందించడంలో తమ సహకారాన్ని నొక్కి చెబుతూ, పాలు, గుడ్లను పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయడంలో ఐటిసి సన్ ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్ ను విడుదల చేసింది. దీనిలోని సవాళ్ల పై ఐటిసి సన్ ఫీస్ట్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో కూడిన పెద్ద చర్చా కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) చైర్మన్ మదన్ మోహన్ మైతీ, ఐడిఏ ఈస్ట్ జోన్ వైస్ చైర్మన్ డాక్టర్ దులాల్ చంద్ర సేన్, క్లినికల్ న్యూట్రిషనిస్ట్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ డాక్టర్ అనన్య భౌమిక్, సెలబ్రిటీ మామ్ కొనినికా బెనర్జీ, నరిషింగ్ స్కూల్స్ సహ వ్యవస్థాపకులు సీఈఓ అర్చన సిన్హా పాల్గొన్నారు . పిల్లల అభివృద్ధి చెందుతున్న సంవత్సరాల్లో గుడ్డు పాలు రెండూ చాలా కీలకమని ప్యానెల్ లోని సభ్యులు ఈ సందర్భంగా అభిప్రాయ పడ్డారు. విటమిన్లు ఎ, డి, ఇ, ఐరన్ మొదలైన అనేక ఇతర పోషకాలతో కూడిన ప్రోటీన్‌కు మూలం అని వెల్లడించారు. పాలు, గుడ్డు వినియోగం పిల్లలకు మరింత ఉత్తేజాన్ని అందించేలా వినూత్న మార్గాలను ప్యానెల్ చర్చించింది. ఈ పరిజ్ఞానం ఆధారంగా మరియు గుడ్డు పాల బిస్కెట్ పరంగా పరిశ్రమ అంతరాన్ని అర్థం చేసుకుం టూ, ఐటిసి సన్‌ఫీస్ట్ ఈరోజు తమ తాజా ఉత్పత్తి ఆవిష్కరణ అయిన సన్‌ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్‌ను 'గుడ్‌నెస్ ఆఫ్ ప్రోటీన్'తో పరిచయం చేసింది. పిల్లలు పోషకాహారాన్ని పొందేలా ఐటిసి యొక్క ఉత్పత్తి అభివృద్ధి బృందం ఈ బిస్కెట్‌ను జాగ్రత్తగా రూపొందించింది. ఇంకా, "సూపర్ కాంబో, సూపర్ టేస్టీ" అనే ట్యాగ్‌లైన్, తమ వినియోగదారులకు 'గుడ్ ఫర్ యు ' ఉత్పత్తుల ను అందించడం లో బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఐటిసి ఫుడ్స్ యొక్క బిస్కెట్స్ కేక్స్ క్లస్టర్, సీఓఓ, అలీ హారిస్ షేర్ ఈ సందర్భంగా చెప్పారు. సన్‌ఫీస్ట్ ఎగ్ మిల్క్ బిస్కెట్లు దక్షిణ తూర్పు భారతదేశం అంతటా రూ.5, రూ. 10, రూ.30. ధరల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## వధూవరులకు అంబేద్కర్ చిత్రపటం బహూకరణ



**పమిడిముక్కల,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించిన మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షు డు గోగులమూడి రాజు. శుక్రవారం మండలంలోని అగ్నిపర్రు గ్రామంలో జరిగిన ఒక వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు మదిరి సాగర్, మేరిలను ఆశీర్వదించి, ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా..బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని నూతన వధూవరులకు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో రాజు మాట్లాడుతూ బహుజనలు రాజ్యాధికార దిశగా పయనించాలని అందుకు ప్రతి ఒక్కరు అంబేద్కర్ గురించి తెలుసుకోవాలని, అలాగే ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటం, భారత రాజ్యాంగం ఉండాలిఅని అన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి వర్రె చిట్టిబాబు, కృష్ణాజిల్లా సెక్రెటరీ గంజి రాజ్ కుమార్, గన్నవరం నియోజక వర్గ అధ్యక్షులు సరిహద్దు ఆంథోని, గుడివాడ నియోజకవర్గం అధ్యక్షులు చేబత్తిన నందేశ్వరరావు, మారుమూడి రాంబాబు గోగులమూడి సాల్మన్ రాజు, బాబి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి : ఎమ్మెల్సీ కే.ఎస్.లక్ష్మణరావు

## జి.ఓ నంబర్ 77 రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్




**మైలవరం, ఆగస్టు 9: (ఆంధ్రపత్రిక):** ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లాలో జరిగే ప్లీనరీ సమావేశాలు శుక్రవారం మైలవరంలో ప్రారంభమయ్యాయి. మైలవరం స్థానిక వీవీఆర్ జూనియర్ కళాశాల నుండి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం గాంధీ గ్రంథాలయం యెదుట బహిరంగ సభ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గోపి నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అనేది దేశవ్యాప్తగా ఉన్న విద్యార్థుల సంఘం అని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యమాలు చేయడం ద్వారా ఆ సమస్యలు కోసం నిరంతరం ఎస్ఎఫ్ఐ నిలబడి పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ ఇవ్వాలని, యూనివర్సిటీలో 5 వేలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సంక్షేమ హాస్టల్ లో సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ స్థాయిలో కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వల్ల కేంద్ర ఆధిపత్యం చెలాయించే విధంగా ఉందని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పేర్కొన్నారు. ఉద్యమాలు చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.

జాతీయ స్థాయిలో కూడా ఎస్ఎఫ్ఐ పోరాటం చేయాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడు తూ డిగ్రీ అడ్మిషన్ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని, అడ్మిషన్ ప్రక్రియ వేగవంతం చేసి తరగతులు నిర్వహించాలని, హానర్స్ డిగ్రీ విధానాన్ని రద్దు చేయాలనీ అన్నారు సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మెస్ , కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు గోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు సిహెచ్.సుధాకర్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చరణ్, మధు, ఊహనబి, భావన, మధు, మయాంక్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు ఆగస్టు 9(ఆంధ్రపత్రిక):** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం గిరిజనులలో ఎక్కువ శాతం ఉందన్నారు. గిరిజనులు పేదరికంలో పుట్టి పేదరికంలోనే చనిపోవడం చాలా బాధాకరమని తెలిపారు. గిరిజనులను పేదరికం నుంచి తొలగించే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనులు అన్ని రంగాల్లో ముందు నిలవాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. గిరిజనులందరికీ ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం జాతీయ నేషనల్ మీడియా ఏఎన్ఐ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తాడేపల్లి లోని ఎస్సీ కార్పొరేషన్ సమావేశ మందిరంలో పెదకూరపాడు నియోజవర్గ అత్తులూరు గ్రామానికి చెందిన మాదిగ రైతులతో సేంద్రీయ వ్యవసాయం మరియు పాడి పరిశ్రమలపై అవగాహన కల్పించారు.

# పర్యావరణానికి దివ్య ఔషధాలు మొక్కలే ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ మాధవ్ కృష్ణ



**అద్దంకి ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** శుక్రవారం .రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బ్రాంచి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గురకాయ పాలెం నందు మొక్కలు నాటే కార్యక్రమం చేయడం జరిగినది. పర్యావరణ ప్రేమికులు రోటరీ మాజీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు జన్మదిన సందర్భంగా వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించినారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్ఐసి అద్దంకి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వి మాధవ్ కృష్ణ మాట్లాడుతూ పర్యావరణానికి మొక్కలే దివ్య ఔషధాలను అన్నారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతి హితంగా నడవాలని మానవుడు నిండు నూరేళ్లు జీవించగలరని అన్నారు ప్రతి సంవత్సరం మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఎల్ఐసి చేపడుతుందన్నారు ఎల్ఐసి ఏజెంట్ అయిన మన్నం త్రిమూర్తుల లకు అభినందనలు తెలియజేస్తున్నా మురోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి మొక్కలు నాటే అభిరుచిఏర్పరుచుకోవాలని అవసరం ఉన్నా లేకున్నా అభివృద్ధి పేరిట వృక్ష సంపద తరిగిపోవుచున్నదని ఆ లోటును కేవలం మొక్కలు నాటడం ద్వారానే భర్తీ చేయుటకు వీలుందని పర్యావరణ పరిరక్షించుటకు విధిగా ప్రతి ఒక్కరు ఒక మొక్క అయినా నాటాలన్నారు.ఈ సందర్భంగా మాధవ కృష్ణ శ్రావణ శుక్రవారం సందర్భంగా పాఠశాల విద్యార్థినిలకు మహిళా టీచర్లకు 50 తులసి మొక్కలను అందజేసినారు పాఠశాల ఆవరణలో జామ బాదం లక్ష్మణ ఫలం గానుగ వేప చింత మునగ మొదలగు మొక్కలను నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మన్నం త్రిమూర్తులు ప్రధానోపాధ్యాయులు ఎల్ సుజాత ఎల్ఐసి ఏబీఎం షేక్ ఖాదర్ మస్తాన్ సత్యనారాయణ కే వినోద్ షేక్ రఫీ చుండూరు మురళి శ్రీనివాసరావు భాష కామేశ్వర శర్మ పిఎటిఎన్ శ్రీనివాసరావు పాఠశాల విద్యా కమిట చైర్మన్ గజ్జల కోటమ్మ శ్రీనివాసరావు నర్రాసుధాకర్ దస్తగిరి మొదలగు వారుపాల్గొన్నారు .విద్యార్థులకు ఎల్ఐసి బ్రాంచ్ తరపున చాక్లెట్స్ బిస్కెట్స్ పంపిణీ చేయడమైనది .

# కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం




**జగ్గయ్యపేట,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద శుక్రవారం క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ "కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం కార్యక్రమం మండల సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 9న దేశ వ్యాప్తంగా కార్మిక , రైతు సంఘాల ఆధ్వర్యంలో కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, కార్మిక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక హక్కుల పరిరక్షణ కై, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కై, వ్యవసాయ రంగం లో డాక్టర్ స్వామి నాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, రైతు మద్దతు ధర చట్టం చేయాలని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులు నుండి కాపాడాలని, కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ వర్కర్స్ కి కనీస వేతనం రూ.26000/- ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, లారీ డ్రైవర్స్, ముఠా వర్కర్స్ కీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్స్ డే-జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, ఐద్వా నాయకులు ఎస్ నాగమణి, బూసమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట.కృష్ణ, సిఐటియు నాయకులు రామ్ ప్రసాద్, ఆర్.శేషు, పారా.ఎలకమ్మ, బుజ్జి పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ వేడుక




**జగ్గయ్యపేట,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ ( వరల్డ్ ట్రైబల్ డే)వేడుకను విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జగ్గయ్యపేట లైమ్ స్టోన్ మైన్స్ నందు వి ఎస్ పి ఎస్సీ మరియు ఎస్టి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడ్మిన్ బిల్డింగ్ లో అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.రామచంద్ర నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యూనిట్ ఇంఛార్జి మైన్స్ నాగరాజుమాట్లాడుతూ, ఆదివాసులు స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన ఆహారం తీసుకుంటూ ప్రకృతి ఒడిలో జీవిస్తున్నారన్నారు. ఆదివాసులు మౌలిక వసతులు, అభివృద్ధి పరంగా చాలా వెనుకబడ్డారన్నారు. నేటికీ వైద్య,విద్య పరంగా వెనుకబడి ఉన్నారన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజానికి ప్రకృతి సంపద పంచడమే తప్ప తిరిగి ఏమి ఆశించని ఆదివాసీల వ్యక్తిత్వం నిత్యస్ఫూర్తి అని కొనియాడారు. ప్రభుత్వాలు తగిన చొరవ చూపి వారి రక్షణ కొరకు చట్టాలను కఠినతరం చేసి ఆదివాసుల సంరక్షణకు చర్యలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పి.సర్వేశ్వరరావు, శ్రవణ్ కుమార్, కిరణ్ కుమార్ సింగ్,కేవీటి చంద్రశేఖర్, రామకృష్ణ, శ్రీధర్,ముకుంద విజయకుమార్, మన్నె శ్రీనివాసరావు. ప్రసాద్ , నవీన్, జివిస్టి ప్రసాద్, అబ్దుల్ గౌస్,రాంప్రసాద్, భాస్కర్, హేమానాయక్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**మైలవరం, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** మైలవరం పట్టణంలో చలవాది ఫెర్టిలైజర్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణ యజమాని చలవాది మధుకి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండే ధరల్లో ఎరువులు, పురుగు మందులను సకాలంలో సరఫరా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదుని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన హనిమిరెడ్డి



**బల్లికురవ ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** బల్లికురవ మండలం పరిది లోని కొప్పరపాలెం గ్రామం నందు కంచర్లవారి వివాహానికి హాజరై నూతన వధూవరులు శ్రీకాంత్,మానసలను ఆశీర్వదించిన అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి పానెం చిన్న హనిమి రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులతో గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు.ఆయన వెంట మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అటవీ శాఖ బృందంతో ఫీల్డ్ ని పరిశీలించిన పై అధికారి



**వినుకొండ, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** అడవులు వృద్ధి భాగంగా మేకలదిన్నె గ్రామం అడవిలో ప్రకృతి, అడవులు సంరక్షణ, వృద్ధి, పెంపకం గురించి అవగాహనా కార్యక్ర మం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త పై అధికారి మాట్లాడుతు ప్రతిఒక్కరు విద్యార్థి కూడా ప్రకృతి అడవులు సంరక్షణ కోసం పని చేయాలనీ గ్రామాలలో నీచ్చారు. ఏదైనా విద్యార్థి యొక్క ఆలోచన గ్రామాల నుండే ప్రారంభం అవుతుంది అని, ప్రతి యొక్క రైతులకు కూడా పర్యావరణ పట్ల అవగాహనా ఆసక్తి ఉండాలని అన్నారు. అడవులలో ఉండే ఔషద మొక్కలు, చెట్లు, తీగలు, కాదలు, పుట్ట కొక్కులు వీటి యొక్క గొప్ప తనం వాటిలో ఉండే ఔషదోప యోగములు అన్ని కూడా వివరించడం జరిగినది.అనంతరం అవగాహనా వాటి తయారీ విధానం, చల్లే విధానం గురించి పూర్తిగా చెప్పడం జరిగింది.పర్యావరణ అటవీ శాఖ అధికారులు చెప్పిన ప్రకృతి అడవి పాఠాలకు ఆకర్షణ అయినా విద్యార్థి విద్యార్థులు జై ప్రకృతి, జై అడవులు అని నినాదాలు చేసి, ఈ క్షణం నుండి మేము ప్రకృతి, అడవి ప్రేమికు లుగా మారినాము అని చెప్పారు .ప్రకృతి సంరక్షణ సైనికులుగా మారిన గ్రామాలలోనే రైతులు చూసి ఇలాంటి విద్యార్థి సైన్యం మరి ంత మంది తయారయ్యి 33.3% ప్రకృతి అడవులు వృద్ధికి తోడ్పా టు కావాలని పర్యావరణ వేత్త అటవీ శాఖ అధికారులు అన్నారు.

## దోమల నివారణకు చీమలపాడు గ్రామంలో ఫాగింగ్ నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బంది



**ఎ.కొండూరు ఆగస్టు 9( ఆంధ్రపత్రిక):** దోమల నిర్మూలనకు చీమల పాడు పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని శుక్రవారం గ్రామ సర్పంచ్ మోర్ల లక్ష్మి సాంబశివరావు తెలిపా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు పరిసరా లపరిశుభ్రత పాటించాలని రోడ్లపై ఎటువంటి చెత్త వేయకుండా ఉండాలని ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు లేకుండా చూసుకో వాలని తెలిపారు. దోమల నివారణలో భాగంగా చీమలపాడు గ్రామంలో ఫాగింగ్ చేయడం జరిగిందని తెలిపారు.

ఇంటి పరిసరాల్లో ఎప్పటికప్పుడు చక్కదిద్దుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి గోపికృష్ణ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనకు జనసేన నాయకుల సత్కారం



**మైలవరం, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** కొండపల్లి పురపాలక సంఘం నూతన కమిషనర్ బి.రమ్య కీర్తనను జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో - కన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్, జనసేన పార్టీ కొండపల్లి మున్సిపాలిటీ నాయకులు చెరుకుమల్లి సురేష్, రాగాల నాని, వెంకీ తదితరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందిం చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన ఆమె తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళు లర్పించిన సిపిఎం పార్టీ నాయకులు



**జగ్గయ్యపేట,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** సిపిఎం పార్టీ జాతీయ నాయకులు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ పట్టాచార్య కు శుక్రవారం పట్టణంలోని డివిఆర్ నగర్ లో గల సిపిఎం పార్టీ కార్యాలయంలో బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా కృష్ణ పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక కర్షక వర్గ నేతగా, పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని మచ్చలేని నాయకుడిగా, ఆదర్శవంతమైన కమ్యూనిస్టు 11 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పేరుపొందిన మహానేత బుద్ధదేవ్ భట్టాచార్య అని అన్నారు.

# కోదండ రామాలయ ప్రతిష్ట





**ఆగిరిపల్లి ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి గ్రామ సమీపాన ఉన్న గోపాలపురం గ్రామంలో శ్రీ కోదండ రామాలయం ప్రతిష్ట కార్యక్రమంలో రెండవ రోజు కార్యక్రమం ఉదయమే విశ్వక్షనారాధన, పుణ్యా వాచన, అగ్ని మదనము, హోమ కార్యక్రమములు, రాత్రి నవగ్రహారాధన, హోమ గుండము నందు హోమ కార్యక్రమంలు జరిగినవని ఆలయ్య కమిటీ సభ్యులు తెలిపారు. మూడవరోజు ఈనెల 9న హనుమత్, సీతాలక్ష్మణ సమేత కోదండరామా లయ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ, విమాన శిఖర ప్రతిష్ట అనంతరం సీతారామ కళ్యాణం జరుగుతుందని వైఖానస ఆగమ ప్రవర శ్రీమాన్ రొంపిచర్ల జనార్ధన్ బట్టన్ వారు తెలిపారు . ఈ సందర్భంగా సాంస్కృతక కార్యక్రమములు, అన్నదాన వితరణ జరుగుతుందని ఆలయ కమిటీ తెలియజేశారు

# అగ్ని ప్రమాదాలపట్ల అవగాహన





**ఆగిరిపల్లి ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి. మండలం లోని తోటపల్లి హీల్ పారడైజ్ సెకండరీ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ టెక్నిక్స్ పై మాక్ డ్రిల్ నిర్వహించిన సందర్భముగా నూజివీడు ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బి ముత్తయ్య మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీ, వాటి వల్ల అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంధనం వలన జరిగే అగ్ని ప్రమాదాలను ఫోమ్ ద్వారా నియంత్రిస్తారని, మిగిలిన అగ్ని ప్రమాదాలలో నీటిద్వారా, కార్బన్ డైయాక్సిడ్ యంత్రాల ద్వారా మరియు చిన్న చిన్న మేళకువల ద్వారా నిలువరించవచ్చని తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ పవన్, హీల్ సిఈఓ కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ బి. సాయిబాబు, అకాడమిక్ ఇంచార్జ్ మిక్కిలినేని హరీష్, ఫైర్ స్టేషన్ సిబ్బంది పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మనం కాసేపు మాట్లాడుకుందాం అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన హైకోర్టు న్యాయమూర్తి



**అద్దంకి ఆగస్టు9 (ఆంధ్రపత్రిక) :**శుక్రవారం హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి యూ. దుర్గాప్రసాదరావు పదవి విరమణ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ వచన కవి చందలూరి నారాయణరావు రచించిన మనం కాసేపు మాట్లాడుకుందాం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు అమరావతిలో హైకోర్టు ఆవరణలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదులు జరిపిన ఈ సభకు కేంద్ర ప్రభుత్వ కౌన్సిలర్ న్యాయవాది బాచిన హనుమంతరావు అధ్యక్షత వహించారు హైకోర్ట్ న్యాయమూర్తి మాట్లాడుతూనారాయణరావును పరిచయం చేస్తూ గతంలో కొన్ని కవితలు గురించి వివరించారు ఇంతకు మునుపే నారాయణరావు వ్రాసిన "మనం కాసేపు మాట్లాడుకుందాం" అనే పుస్తకాన్ని చదివి అభినందించారు ఈ మేరకు సాహిత్యం పట్ల తనకున్న అభిరుచిని తెలియచేస్తూ నారాయణరావు కవితలలోఉన్న సరళతను చక్కని అందమైన భావ వ్యక్తీకరణను కొనియాడారు సమాజంలో సాహిత్యభివృద్ధిని ఆకాంక్షిస్తూ పలు అనుభవాలని వివరించారు అనంతరం హై కోర్ట్ న్యాయమూర్తి పదవి విరమణ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారుఆయన ఛాంబర్లలో ఆయనను కలసి సాహితీ స్రవంతి పక్షాన జరిగే పలు కార్యక్రమాలు గురించి వివరించారు.

## ప్రభుత్వ పథకాలను పరిశీలించిన కేంద్ర ఎన్ఆర్ఎల్ఎమ్ టీం



**కొరిశపాడు/బాపట్ల ఆగస్టు9(ఆంధ్రపత్రిక):** శుక్రవారం ఢిల్లీ నుండి వచ్చిన కేంద్ర ఎన్ ఆర్. ఎల్.ఎమ్ సభ్యుల బృందం బాపట్ల జిల్లా లోని ప్రభుత్వ పథకాల పురోగతిని పరిశీలి ంచారు బాపట్ల జిల్లా డి ఆర్ డి ఏ నందు లైన్ డిపార్ట్మెంట్స్ అయినా జిల్లా పరిషత్, హెల్త్ డిపార్ట్మెంట్, సోషల్ వెల్ఫేర్ , ఐసిడిఎస్ మరియు డి ఆర్ డి ఎ లో ఉన్న అన్ని కాంపోనెంట్ల జిల్లా ప్రాజెక్టు మేనేజర్లలతో అమలు జరుగుతున్న ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. తదుపరి జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ పథ కాలను గూర్చి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై పిచ్చి రెడ్డి , సెర్ప్ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి ఎన్ .సత్యభామ , నేషనల్ రూరల్ లవ్లీ వుడ్ మిషన్ టీం సభ్యులు మౌజ్జం అన్సారి, ఎమ్ డి . కఫిల్ ఖాన్, మరియు సమ్యక్ లోహకరేలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

## పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి



విజయవాడ పశ్చిమ, ఆగస్టు 9, (ఆంధ్రపత్రిక): మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. రోటరీ విజయవాడ మిడ్ టౌన్, మరియు రోటరీ విజయవాడ శ్రీ దుర్గ సంయుక్త ఆధ్వర్యంలో భవానిపురంలోని ఎన్డీయే కార్యాలయంలో శుక్రవారం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుజనాచౌదరి ముఖ్య అతిథిగా హాజరై వందమంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందాలన్న సంకల్పంతో కోల్ ఇండియా లిమిటెడ్ వారు , సిఎస్ఆర్, ప్రాజెక్టులో భాగంగా కుట్టు మిషన్లను అందించడం శుభ పరిణామం అన్నారు.

కోలిండియా ప్రాజెక్టు వారు , రోటరీ మిడ్ టౌన్,రోటరీ శ్రీదుర్గ వారు, తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. తన చేతుల మీదుగా రెండవసారి కుట్టు మిషన్లను పంపిణీ చేయడం సంతోషం అన్నారు.

రానున్న రోజుల్లో పశ్చిమ నియోజకవర్గం లోని మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చి , మరిన్ని కుట్టు మిషన్లను పంపిణీ చేసి మహిళా అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ రావూరి వెంకటసుబ్బారావు, చైర్మన్ గౌడుగు కృష్ణారెడ్డి, గుడిపాటి కిషోర్, కె.వి శ్రీనివాసరావు, స్మార్ట్ ఆంధ్ర ఫౌండేషన్ శివ శంకర్ రావు, కూటమి నాయకులు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెస్ బేగ్, యేదుపాటి రామయ్య, తిరుపతి అనూష, అబ్దుల్ ఖాదర్, రోటరీ క్లబ్ మహిళలు హాజరయ్యారు.

# దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్లను బహిష్కరించాలి

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు



ఎ.కొండూరు, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక): దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్ల చేతుల నుండి వ్యవసాయ రంగాన్ని రక్షించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ క్విట్ కార్పొరేట్ నిరసన, ధర్నా కార్యక్రమాన్ని శుక్రువారం ఎ.కొండూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం, సిఐటియు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈధర్నా కార్యక్రమంలో మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్ లను బహిష్కరించి, కార్పొరేట్ల చేతులు నుంచి వ్యవసాయ రంగాన్ని కాపాడాలన్నారు. నరేంద్ర మోడి ప్రధానిగా కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వ రంగాన్ని అడ్డగోలుగా కార్పోరేట్లకు కట్టబెడుతుందన్నారు. కార్మికులకు ఉన్న కనీస సౌకర్యాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తెచ్చింద న్నారు.గౌతమ్ ఆదాని, అంబాని సోదరులు, వేదాంత అనిల్ అగర్వాల్ లాంటి కార్పోరేట్లకు వివిధ రూపాలలో వారికి లబ్ధిచేకూర్చే విధానాలు అమలు చేస్తుం దన్నారు. సామాన్య ప్రజల పైన పన్నుల భారాన్ని మోపుతూ కార్పోరేట్లపైన సంపద పన్ను రద్దు చేసిం దన్నారు. రైతు సంఘం నాయకులు ఆళ్ళ అమ్మిరెడ్డి మాట్లాడుతూ పంటలు గిట్టుబాటు కాక రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారన్నారు. బిజెపి విధానాలతో రైతు దివాళా తీస్తున్నాడ న్నారు. పంటలకు మద్దత్తు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు పి.ఆనందరావు,ఎస్. రామకృష్ణారెడ్డి, సిహెచ్. కనకయ్య,యోహాను,పి.సుందరయ్య, రామకృష్ణ, కేవ్లా, వెంకటేశ్వరావు, బద్దు,బి.శ్రీను, తిరపతరావు, చంద్ర లాల్, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజలకు సహకారబ్యాంకుల సేవలు అభినందనీయం

## పశ్చిమ శాసనసభ్యులు సుజనాచౌదరి



విజయవాడ పశ్చిమ, ఆగస్టు 9, (ఆంధ్రపత్రిక): ప్రజలకు చేరువుగా సహకార బ్యాంకు సేవలు అందచేయడం అభినంద నీయమని పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనాచౌదరి అన్నారు. శుక్రవారం విద్యాధరపురం 39వ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కనకమహాలక్ష్మి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను పశ్చిమ ఎమ్మెల్యే శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సుజనాచౌదరి మాట్లాడుతూ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు పశ్చిమంలో స్థాపించడం సంతోషకరమన్నారు. చిన్న తరహా పరిశ్రమలు, మధ్యతరగతి ప్రజలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించడంలో సహకార బ్యాంకులు చేరువుగా ఉంటాయన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు, స్థానిక ప్రజలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ తమ 32 వ బ్రాంచ్ ను విద్యాధరపురంలో ప్రారంభించడం శుభ పరిణామమని అన్నారు. విశాఖలోని అక్కయ్యపాలెం ప్రధాన కార్యాలయంగా బ్యాంకింగ్ సేవలంది స్తున్న కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ అంచలంచెలుగా ఎదుగుతూ అనేక వేలమంది ఖాతాదారుల నమ్మకాన్ని పొందిందన్నారు. డిపాజిట్లపై అధిక వడ్డీని అందించడంతో,పాటు తక్కువ వడ్డీకే బంగారు రుణాలు అంద జేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జాతీయ అధి కార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం, వైస్ చైర్మన్ గోలి రామ కృష్ణ, సీఈవో కే శ్యామ్ కిషోర్, బ్రాంచ్ మేనేజర్ సత్యవతి, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ గడ్డం బాల వెంకట రత్నం, నాయకులు ఎమ్మెస్ బేగ్, రేగళ్ళ లక్ష్మణరావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ పి సి ఎల్ పెట్రోల్ బంకును ప్రారంభించిన కాగిత...



పెడన, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక): పెడన నియోజకవర్గం పెడన రూరల్ మండలం నందమూరు విశాల సహకార పరపతి సంఘం వారు నూతనముగా మడక గ్రామంలో నిర్మించిన హెచ్.పి.సి.ఎల్ పెట్రోల్ బంకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి గీతాంజలి శర్మ , మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథ ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం

## కూనసాని నాగబాబు...



కృత్తివెన్ను , ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక): అపర భగీరథ ప్రభుత్వంగా కుటమి ప్రభుత్వం ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన కార్యదర్శి కూనసాని నాగబాబు అన్నారు . గోదావరి జలాలను కృష్ణా జలాలతో పట్టిసీమ ద్వారా కలిపి అపర భగీరథుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్ర పుటల్లోకి ఎక్కారు. అలాగే కృష్ణా నది నుంచి పెడన నియోజవర్గం కృత్తివెన్ను మండలం శివారు వరకు ఉన్నటువంటి మంచినీళ్లచెరువులకు నేరుగా పైప్ లైన్ ఏర్పాటు చేయడం వలన మరొక్క మారు కూటమి ప్రభుత్వం చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని, ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే మంచి పని చేసే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్వం పురాణాల్లో మునులు చెప్పిన విధంగా నదీ పరివాహ ప్రాంతం యొక్క నీరు త్రాగడం వలన అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని చెప్పడం జరిగింది. నేరుగా నదిలో నుంచి పైప్ లైన్ ద్వారా చెరువులకు నీరు అందించినట్లయితే ప్రజలకు ఎన్నో ఆరోగ్య కరమైన ప్రయోజనాలు కలుగుతాయని ఆ విధంగా చంద్రబాబు నాయుడు చేసి చరిత్ర పుటల్లో నిలిచిపోవాలని ఆయన కోరుకున్నారు. ముఖ్యంగా నది నుండి డెల్టా కాలువలకు వచ్చేటువంటి నీరులో ఎన్నో డ్రైనేజీల నుంచి సెప్టిక్ ట్యాంకుల నుంచి మరియు చెరుకు ఫ్యాక్టరీ నుంచి మొలాసిస్ లాంటి విష పదార్థాలు ఎన్నో మన కాలువల ద్వారా మనం తాగే మంచినీటి చెరువుల్లోకి రావడం వలన ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, భారీ గా క్యాన్సర్ వ్యాధి, చర్మవ్యాధులు హార్ట్ ఎటాక్ పక్షవాతం లాంటి ఎన్నో రోగాలు ఇలాంటి కలుషితమైన నీరు త్రాగడం వలన వస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్న తరుణంలో ఈ విషయంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించి నది నుంచి నేరుగా పైప్ లైన్ ద్వారా నీరు అందించడం వలన ఎక్కడా కూడా నీరు కలుషితం అయ్యే అవకాశం ఉండదు అని ఆయన అన్నారు. ఈ విషయమై త్వరలో మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాల సౌరి, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మరియు మంత్రి కొల్లురవీంద్ర దృష్టికి తీసుకుని తీసుకుని వెళ్లి వారి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకుని వెళ్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రయత్నంలో ప్రజలు అందరూ తనకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శ్రీనన్న పేరిట మహిళలకు చీరల పంపిణీ



విజయవాడ పశ్చిమ, ఆగస్టు 9, (ఆంధ్రపత్రిక): మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన సేవావారోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీనన్నదళం రాష్ట్ర అధ్యక్షులు పోతిన వరప్రకాష్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలను పంపిణీచేసారు. ఈ సందర్భంగా పోతిన వరప్రకాష్ మాట్లాడుతు తమ నాయకుడైన వెలంపల్లి పేరిట ఈ వారం రోజులూ రోజుకొక సేవా కార్యక్ర మాన్ని నిర్వహిస్తామన్నారు. శ్రీనన్న వెంటే ప్రజలు వున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతిన శ్రీనివాసరావు, మజ్జి శ్రీనివాసరావు, బెవర అప్పల నర్సయ్య, గూడేల శ్రీనివాసరావు ,బాయన అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# సంతమాగులూరు ఎస్సై పర్చూరుకు బదిలీ



సంతమాగులూరు ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక): సంత మాగులురు పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సురేష్ ను బదిలీ చేస్తూ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనను బాపట్ల జిల్లాలోని పర్చూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. తక్షణమే ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని ఎస్పి చెప్పారు .బదిలీ అయిన సురేష్ స్థానంలో ఎస్సైగా ఇంకా ఎవరిని నియమించలేదు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎ. కొండూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే



ఎ. కొండూరు ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):ఎ. కొండూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వి.స్వాతి శుక్రవారం తెలిపారుఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఫ్రిజ్ లు వెనుక భాగంలో ఉన్న కంటైనర్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం కూలర్లు వాడని టైర్లు, తొట్టెల లో నీరు నిల్వ లేకుండా చూసుకుని దోమలు వృద్ధి చెందకుండా దోమ కాటు నుంచి తప్పించుకోవడం ద్వారా మలేరియా, డెంగ్యూవంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని తెలియజేశారు దోమ లార్వా ఉన్న ప్రాంతాలను గుర్తించి నిర్మూలించడం జరిగిందని జ్వరాల తీవ్రత ఎక్కువగా వున్న 6 గ్రామాల్లో వైద్య శిబిరాలు కొనసాగిస్తున్నట్లుగా వైద్యాధికారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పీహెచ్.సీ సూపర్ వైసర్ ఎం బాల మురళీ కృష్ణ, హెచ్ వి.పద్మావతి ఏఎన్ఎం లు ఎం.ఎల్ హెచ్ పి లు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పాఠ్యపుస్తకాలు , నోట్ బుక్స్ పంపిణి

## కాగిత కృష్ణ ప్రసాద్..



పెడన, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక): పెడన ,శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు నోట్ బుక్స్ ,బ్యాగ్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యా ర్థు లు ఇష్టపడిచదివి ప్రభుత్వం వారు అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ,బ్యాగ్ సక్రమంగా ఉపయోగించుకొని ఉన్నతస్థాయి కి ఎదగా లని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి బొడ్డు వేణుగోపాల్ రావు మాట్లాడుతూ కళాశాల పూర్వపు మరియు ప్రస్తుత పరిస్థితులును వివరిస్తూ నేటి స్థితిగతులను విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం వారు అందించే సదుపాయాలు ఉపయో గించుకొని మంచి స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరి యు అతిథులుగా విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన ఉచిత పాఠ్యపుస్తకాలు ,నోట్ బుక్స్ మరియు బ్యాగులు అందించారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి ,సైదా ,రూపానాగశ్రీ ,శ్రీనుబాబు ,వెంకన్న, నిరంజన్ ,గంగాధర్, రాజ్యలక్ష్మి ,దుర్గ ,రాజ్యలక్ష్మి ,మధులత , విజయ్ ,ఉదయభాస్కర్, గిరి , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎ.కొండూరు మండలంలో ఏరులై పారుతున్న కాపు సారా

## కాపుసారా మత్తులో జోగుతున్న యువత అంధకారంలో భవిత

## పోలీసుల దాడులు జరుగుతున్న ఆగని తయారీ విక్రయాలు





ఎ.కొండూరు ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక): ఎ.కొండూరు మండలంలోని గొల్లమందల తండా, రేపూడి తండా, జీళ్ళకుంట, కుమ్మరి కుంట్ల, పాల్తియా తండా, మాధవరం ఎల్ఐజి తండా, కేశ్యా, గ్యామా, పెద్ద తండా, వెంకట తండాలలోకాపు సారా ఏరులై పారుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు భారీగా పెంచడం తోకాపు తయారీ విక్రయ కేంద్రాలు ఈ ప్రాంతంలో ఊపొందుకున్నాయి. మరోవైపు కాపు సారా విక్రయ కేంద్రాలను అరికట్టేందుకు పోలీసులు పెద్ద ఎత్తున దాడులు నిర్వహిస్తున్నా అక్ర మార్కులు బరితెగిస్తున్నారు. కేసులు నామమాత్రంగా ఉండటంతో ఎన్నిసార్లు అరెస్టులు అయినా కాపు సారా యదేచ్ఛగా తయారు చేస్తున్నారు. కాపు సారా తయారీకి కావలసిన ముడి సరుకైన నల్ల బెల్లం, పట్టిక నవాసారం ను మండలంలోని పలు గ్రామాల్లో వ్యాపారస్తులు బహిరంగంగా విక్రయిస్తున్నారు. సారా తయారీకి కావలసిన ముడి సరుకును విక్రయిస్తున్న వ్యాపారులపై, తయారీదారులపై సెబ్ పోలీస్ అధికారులు, పోలీసులు దాడులు నిర్వహించవలసి ఉండగా అంటి ముట్టని వైఖరి అవలంబిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ మండలంలో ఒక పక్క కిడ్నీ వ్యాధితో వందలాదిమంది మృత్యువాత పడుతున్న ప్పటికీ, కాపు సారా విక్రయాలను అరికట్టకపోవడంతో గిరిజన యువకులు కాపు సారా సేవించి అనారోగ్య పాలవుతున్నారు. మరికొందరు మృత్యువాత పడ్డ సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి.

దీంతో అనేక పచ్చని సంసా రాలు బజారున పడటంతో కుటుంబాలు చిన్నాభిన్న మైపోతు న్నాయి. ఈ ప్రాంతంలో తయా రైన సారాను ద్విచక్ర వాహనా లపై వేరే ప్రాంతాల కు గుట్టు చప్పుడు కాకుండా తరలి స్తూవే లాది రూపాయల సొమ్ములు చేసుకుంటున్నారు.ఈ సారా ను గ్రామాలకు సమీపంలోని మామిడి తోటల్లో, వాగుల్లో, అటవీ ప్రాంతంలో, ఇళ్లలో బహిరంగంగా తయారు చేస్తున్నప్పటికీ పోలీ సులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వీరి వ్యాపారం మూ డు పువ్వులు ఆరు కాయలు లాగా విరాజిల్లుతుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ పోలీసులు ఈ ప్రాంతంలో కాపు సారా బట్టీలపై, విక్రయ కేంద్రాలపై, దాడులు నిర్వహించి, పూర్తిస్థాయిలో కాపుసారా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కృత్తివెన్ను ఎస్ఐగా పైడి బాబు బాధ్యతలు స్వీకరణ



కృత్తివెన్ను,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక): కృత్తివెన్ను ఎస్ఐగా అయిన మిల్లి పైడిబాబు శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరి ంచారు. ఎన్ని కలకు ముందు బంటు మిల్లి ఎస్ఐగా పని చేసిన పైడి బాబు ఎన్ని కల బదిలీ ల్లో భాగంగా ఆత్కూరు ఎస్సై గా బదిలీ అయ్యారు. ఎన్ని కల తర్వాత సాధారణ బదిలీ ల్లో భాగంగా కృత్తివెన్ను ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన కొల్లాటి నాగరాజు వి ఆర్ కు బదిలీపై వెళ్లారు.

బంటుమిల్లి పోలీస్ స్టేషన్‌లో పని చేసినప్పుడు సమర్థవంతమైన పోలీసు అధికారిగా పేరు తెచ్చు కున్నారు.పైడి బాబు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# చిన్నగాంధీ బొమ్మసెంటర్లో వాహనాల తనిఖీ



నూజివీడు, ఆగస్టు 9, (ఆంధ్రపత్రిక ): నూజివీడు పట్టణంలో చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో సరైన ధ్రువపత్రాలు లేని వాహ నాలకు చలానాలు విధిస్తున్న పట్టణ సీఐ మూర్తి మరియు ఎస్ఐ దావులూరి రా మకృష్ణ. అలాగే హెల్మెట్ ధరించే వాహన దారులను ఆపి వారిని అభినందిస్తూ వారికి గులాబీలు అందిస్తున్న పట్టణ సీఐ మూర్తి మరియు ఎస్ఐ రామకృష్ణ. ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే వాహనం నడిపేటప్పుడు సరైన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని అలాగే వారి ప్రాణాల భద్రతగా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పట్టణ సీఐ మూర్తి తెలిపారు.

# బంటుమిల్లిలో ధర్నా నిర్వహించిన రైతు సంఘం నాయకులు



బంటుమిల్లి ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక): యస్ కె యమ్, ఎ.పి. రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు బంటిమిల్లి మండలంలో క్విట్ కార్పొరేట్స్.. సేవ్ వ్యవసాయ రంగం ..సేవ్ ఇండియా ..నినాదంతో, నిరసనలతో ధర్నా చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వ్యవసాయ రంగం నుంచి కార్పొరేట్లు ను తొలగించి ,రైతులకు, కౌలు రైతులకు, కార్మికులకు వ్యవసాయరంగానికి న్యాయం చేయాలని ,క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో .. ఈరోజు క్విట్ కార్పోరేట్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వర రావు, సిఐటియు నాయకురాలు పరుచూరి ధనశ్రీ , మాజేటి శ్రీనివాస రావు, బంటుమిల్లి మండల రైతు సంఘం అధ్యక్షులు మలిశెట్టి శివరాం ప్రసాద్ తది తరులు మాట్లాడారు . ఈ కార్యక్రమానికి బంటు మిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ అధ్యక్షత వహించారు .

ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి వెంక టేశ్వరరావు, గౌరిశెట్టి నారాయణరావు, జన్యావుల కన్నారావు, వెంట్ర పాటి శ్యాంసుందర్, పొదిలి వెంకన్న , వై. రవి,నాగిశెట్టి కృష్ణమూర్తి ,నాగిశెట్టి చంద్ర శేఖర్, గౌరిశెట్టిబాబురావు, గౌరిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

# దింతెనపాడు గ్రామం ఎంపీపీ స్కూల్ చైర్మన్‌గా కొచ్చర్ల చందు



యద్లపాడు, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక): మండల పరిధిలోని దింతెనపాడు గ్రామం స్థానిక ఎంపీపీ స్కూ ల్ నందు గురువారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఎంపీపీ స్కూల్ చైర్మన్ గా కొచ్చర్ల చందు, వైస్ చైర్మన్ గా తుమ్మలగుంట శ్రావణ సంధ్య, కమిటీ సభ్యులని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి. రాజా, ఉపాధ్యాయులు టి.ప్రకాష్ విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైసిపికి మరో షాక్

(మొదటిపేజీ తరువాయి)

ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. పార్టీని గాడిలో పెట్టడానికి నానా తిప్పలు పడుతున్న అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి నేతలు దిమ్మతిరిగే షాకులిస్తున్నారు. ఒకరా ఇద్దరా పదుల సంఖ్యలో ముఖ్య నేతలు, మాజీలు రాజీనామా చేసేసి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల్లో చేరిపోతున్నారు. ఇంకొందరు రాజీనామా చేసి కండువా కప్పుకోవడానికి మంచి రోజు కోసం ఎదురు చూస్తున్నారు. మరోవైపు మాజీలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లో సీనియర్ నేత, జగన్‌కు అత్యంత నమ్మకస్తుడిగా ఉన్న ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) రాజీనామా చేసారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైసీపీకి పెద్ద దిక్కుగా ఉన్న ఆళ్ల నాని పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. ఏలూరు జిల్లా అధ్యక్ష పదవితో పాటు నియోజకవర్గ ఇంఛార్జ్ పదవికి కూడా ఆళ్ల రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇకపై తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పంపారు. అయితే.. గత కొన్ని రోజులుగా పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల నాని అసంతృప్తిగా ఉన్నట్లు వైసీపీ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ విషయాలపై నాని గానీ.. ఆయన ప్రధాన అనుచరులు, ద్వితియ శ్రేణి నేతలు ఎక్కడా స్పందించం లేదు. రాజీనామాను వైసీపీ హైకమాండ్ అంగీకరిస్తుందా లేకుంటే తాడేపల్లి ప్యాలెస్‌కు పిలిపించి వైఎస్ జగన్ బుజ్జగిస్తారా..? అనేది తెలియట్లేదు. ఆళ్ల నాని.. వైఎస్ కుటుంబానికి వీరవిధేయుడు. వైఎస్ జగన్ రెడ్డికి కూడా అత్యంత నమ్మకస్తుడు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో నాని ఘోర పరాజయం పాలయ్యారు. మొదట్లో కాస్తో కూస్తో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన.. గత కొన్ని రోజులుగా పూర్తిగా దూరమయ్యారు. ఇప్పుడు ఏకంగా వైసీపీకే రాజీనామా చేసేశారు. నాని తదుపరి కార్యాచరణ ఏంటి అనేదానిపై క్లారిటీ లేదు.

# మధ్యంతర బెయిల్‌కు హైకోర్టు నిరాకరణ..

(మొదటిపేజీ తరువాయి)

ఆశ్రయించారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. రఘురామకు కస్టోడియల్ టార్చర్‌లో గాయాలైనట్లు గతంలో సుప్రీంకోర్టు అభిప్రాయపడిందని సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. విజయ్‌పాల్‌కు ముందస్తు, మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దని కోరారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకొని మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వడానికి ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. మరోవైపు పిటిషనర్ తరఫున జీవీఎస్ కిశోర్ కుమార్ వాదనలు వినిపించారు. నిబంధనల ప్రకారమే రఘురామ కృష్ణరాజును విచారించామని.. కస్టోడియల్ టార్చర్ జరగలేదన్నారు. పిటిషనర్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని.. ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టును కోరారు. 2021 మేలో తనపై రాజద్రోహం కేసు నమోదు చేసి సీఐడీ అధికారులు రాత్రంతా కస్టడీలో నిర్బంధించి హతమార్చేందుకు యత్నించారని రఘురామకృష్ణరాజు ఇటీవల నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ సీఎం జగన్, అప్పటి సీఐడీ విభాగాధిపతి పీవీ సునీల్‌కుమార్, అప్పటి నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు, సీఐడీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్ తదితరులపై కేసు నమోదు చేశారు.

# త్వరలో ఉచిత బస్సు ప్రయాణం

**అమరావతి,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ, రవాణా శాఖలపై ఉన్నతాదారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యమైందని మండిపడ్డారు. కారుణ్య నియామకాలపై చర్చించామన్న ఆయన.. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎంతో చర్చిస్తామన్నారు.రాష్ట్రంలో రేషన్, మైన్స్ అక్రమ రవాణాను నివారిస్తామన్నారు. ఆర్టీసీలో కాలం చెల్లిన బస్సులను తొలగించి కొత్తవి తీసుకొస్తామని చెప్పారు.ఆర్టీసీలో 7 వేల మంది సిబ్బంది కొరత ఉందని.. వీటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుటుందని తెలిపారు. ఆర్టీసీ, రవాలూ శాఖలపై ఈనెల 12న మరోసారి సీఎం సమీక్షిస్తారన్న ఆయన, మహిళలకు ఉచిత ప్రయాణం అమలుపై సీఎం చర్చిస్తారని చెప్పారు.

# వక్ఫ్ సవరణ చట్టం బిల్లు..

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు(నరసరావుపేట), వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి(రాజ్యసభ) సభ్యులుగా ఉంటారు. వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం కాస్త వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపించనున్నట్లు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు.

# నీట్-పీజీ పరీక్ష వాయిదా కుదరదు

(మొదటిపేజీ తరువాయి)

షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఆదివారం ఈ పరీక్ష జరగనుంది. గత ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోంది. ఇప్పటివరకు పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే, నీట్-యూజీ 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం కావడంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. దేశ వ్యాప్తంగా 185 నగరాల్లో ఆగస్టు 11న కంప్యూటర్ ఆధారిత విధానంలో రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

# మనీష్ సిసోడియాకు భారీ ఊరట

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. ఈ మేరకు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పు వెలువడింది. ఎక్సైజ్ పాలసీ కేసులో 17 నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనంతుది తీర్పును వెలువరించింది. ప్రతి సోమవారం దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాలని సిసోడియాను సుప్రీం ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా సుప్రీం విచారించింది. విచారణ పూర్తయిన అనంతరం కొద్ది రోజుల క్రితం తీర్పును రిజర్వ్ చేసి నేడు వెలువరించింది. ఈ క్రమంలోనే 17 నెలల తర్వాత మనీష్ సిసోడియా బయటకు రానున్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ మద్యం విధానం కేసులో బెయిల్ లభించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సైతం బెయిల్ మంజూరు కావడంతో ఆప్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియాకు బెయిల్ సుప్రీం బెయిల్ ఇచ్చింది. ఏ నిందితుడిని కాలపరిమితి లేకుండా జైలులో ఉంచలేరని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేసు విచారణలో పురోగతి లేకపోతే... ఒక పరిమితి దాటిన తర్వాత జైలులో ఉంచలేరని పేర్కొంది. అలా కాదు అని... జైలులో ఉంచాలి అనుకుంటే ఆ వ్యక్తి హక్కులు హరించడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. బెయిల్‌కి అప్లికేషన్ పెట్టుకోవడం, బెయిల్ పొందడం వారి హక్కు అని ధర్మాసనం పేర్కొంది. సిసోదియాకు బెయిల్ ఇవ్వొద్దు అని దర్యాప్తు సంస్థలు చేసిన వాదనలు అన్నింటినీ ధర్మాసనం తోసిపుచ్చింది. విచారణ ఆలస్యం కావడానికి సిసోడియా కూడా కారణమన్న ట్రయల్ కోర్టు ఆదేశాలను సైతం పక్కనబెట్టింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలను కూడా సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ అనేది నియమమని.. జైలు మినహాయింపు అని ట్రయల్ కోర్టులు, హైకోర్టులు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ట్రయల్ వేగంగా జరిగేందుకు సిసోడియా సహరించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సిసోడియా బెయిల్‌ను ఈడీ, సీబీఐ వ్యతిరేకించాయి. సిసోడియా విచారణకు సహకరించడం లేదని, జాప్యం చేస్తున్నారని, అనవసరపు పత్రాలను తనిఖీ చేయాలని కోరుతున్నారని సుప్రీంకోర్టుకు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. సిసోడియాకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టును దర్యాప్తు సంస్థలు కోరాయి. గతేడాది అక్టోబర్ నుంచి తనపై ఉన్న కేసుల్లో ఎలాంటి పురోగతి లేదని కాబట్టి తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును సిసోడియా కోరారు. మొత్తానికి ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది.

# విత్తన కొరత లేదని చెప్పగలరా

(మొదటిపేజీ తరువాయి)

వివరణ తలా తోక లేనిదని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. సాగర్ కుడికాలువ కింద రైతు లకు విత్తన కొరత లేదని గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పగలరా అని ఆమె ప్రశ్నించారు. పల్నాడు జిల్లాలో కౌంటర్ల దగ్గర రైతుల పడుతున్న కష్టాలు మీకు కనిపించడం లేదా అని నిలదీశారు. సంబంధిత శాఖ మంత్రిగా నేరు గా పరిస్థితి చూసే మాట్లాడుతున్నారా అని షర్మిల విస్మయం వ్యక్తం చేశారు. రాత్రంతా క్యూలైన్లో రైతులను నిలబెట్టడమా మీ కూటమి ప్రభుత్వ ఏలుబడి అని ఆమె ప్రశ్నించారు. సంక్షోభం నుంచి సంక్షేమం అంటే కుండపోత వర్షంలో మహిళలను ఇబ్బందులు పాలు చేయడమే కాబోలు అని షర్మిల ఎద్దేవా చేశారు. రైతుల గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పే దమ్ము లేక కుటుంబాన్ని గుంజు తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వానికి రైతు సంక్షేమం పట్టకనే కదా మీకు పట్టం కట్టింది, జగన్ నిండా ముంచారనే కదా 11 సీట్లకు పరిమితం చేసిందని టీడీపీ ప్రభుత్వంపై షర్మిల ప్రశ్నలు సంధించారు. మోసం చేశారనే కదా కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని వైసీపీ పాలనపై షర్మిల విమర్శలు చేశారు. రైతులను వ్యతిరేకించే బీజేపీతో మీరు కూటమి కట్టి, పక్షపాతిగా ఉంటామని హామీలు ఇచ్చి, గద్దెనెక్కి, ఇప్పుడు వాళ్లను వర్షంలో నిలబెట్టారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మీ సర్కారుకి న్యాయమా అని ప్రశ్నించారు. నాట్లు వేసిన 130 రోజుల్లోనే పంట చేతికి వస్తుందని జేజీఎల్ 384 రకం విత్తనాలను కావాలని అడగడం రైతులు చేసిన పాపం అంటారా అని నిలదీశారు. రైతు అడిగింది ఇవ్వాలని హక్కుగా మేము ప్రశ్నిస్తే రెచ్చగొట్టినట్లు ఎలా అవుతుందో, వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు.

# నచ్చిన దుస్తులు ధరించే అవకాశం ఉండాలి

- కాలేజీ క్యాంపస్‌లో హిజాబ్, బుర్ఖా, నిఖాబ్ నిషేధం సరికాదు
- చెంబూరు కళాశాల ఉత్తర్వులపై స్టే విధించిన సుప్రీం



**న్యూఢిల్లీ,ఆగస్టు 9 :** కాలేజీ క్యాంపస్‌లో హిజాబ్, బుర్ఖా, నిఖాబ్ ధరించకూడదంటూ చెంబూరు కళాశాల జారీ చేసిన సర్క్యులర్‌పై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం స్టే విధించింది. ముంబయిలోని ఎన్‌జి ఆచార్య, డికె మరాఠే కాలేజీకి చెందిన ముస్లిం విద్యార్థినులు దాఖలు చేసిన పటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కళాశాల విధించిన షరతులపై జస్టిస్ సంజీవ్‌ఖన్నా, సంజరుకుమార్ ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కాలేజీ యాజమాన్యం వాదనలపై జస్టిస్ సంజీవ్‌ఖన్నా ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల పేర్లు మతాన్ని బహిర్గతం చేయడం లేదా నెంబర్స్ ద్వారా వారిని గుర్తించమని అడుగుతారా? అంటూ జస్టిస్ సంజరుకుమార్ ప్రశ్నించారు. కాలేజీ తరపు సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ వాదనలు వినిపిస్తూ ఇది ప్రైవేట్ సంస్థ అని చెప్పగా.. కాలేజీ ఎప్పటి నుంచి పని చేస్తుందని జస్టిస్ సంజరుకుమార్ ప్రశ్నించారు. 2008 నుంచి కళాశాల ఉనికిలో ఉందని చెప్పగా.. ఇన్నాళ్లు మీరు ఎందుకు సూచనలు చేయలేదు? మతాన్ని అకస్మాత్తుగా గుర్తించారా? ఏళ్ల తర్వాత ఇలాంటి సూచనలు చేయడం దురదృష్టకరమని.. తిలకం ధరించిన వారిని సైతం అనుమతించబోమని చెబుతారా? అంటూ జస్టిస్ ఖన్నా న్యాయవాదిని ప్రశ్నించారు. కాగా, 441 మంది ముస్లిం విద్యార్థులు కళాశాలకు సంతోషంగా హాజరవుతు న్నారని.. కొందరు మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. అయితే నచ్చిన దుస్తులు ధరించేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలని న్యాయస్థానం తెలిపింది. ఈ విషయంలో స్పందన చెప్పాలని ముంబయి ఎడ్యుకేషన్ సొసైటీని సుప్రీంకోర్టు కోరింది. ఈమేరకు కళాశాలకు నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను నవంబర్‌కి వాయిదా వేసింది. స్టే ఆర్డర్‌ను ఎవరూ దుర్వినియోగం చేయొద్దని బెంచ్ స్పష్టం చేసింది. ఆర్డర్‌లో సవరణలు కోరేందుకు కళాశాల అధికారులకు అనుమతి ఇచ్చింది.

# బంగ్లాలో హిందువులపై దాడులు..

ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ,ఆగస్టు 9 :** కల్లోలిత బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు జరుగుతుండంపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనారిటీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీ నియమించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. 'బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని.. భారత్ - బంగ్లాదేశ్ సరిహద్దుపై ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడానికి మోదీ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులు, హిందువులతోపాటు ఇతర మైనారిటీ వర్గాల భద్రతకు సంబంధించి అక్కడి ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేపడుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో దక్షిణ బెంగాల్, త్రిపుర విభాగాల బీఎస్ఎఫ్ ఐజీ స్థాయి అధికారులు, ల్యాండ్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి హోదాకు సమానమైన ముఖ్య సలహాదారుగా వ్యవహరిస్తోన్న యూనస్.. పౌరుల భద్రతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. వారిపై దాడుల్ని ఆపడం ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. అయితే, కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతుండటం భారత్ సహా పలు దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

# రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

- ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపు - ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది..' అని స్పష్టం చేశారు. ఊబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీ వ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ , మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సభలో మాట్లాడారు. హైదరాబాద్ ను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు టెక్నాలజీ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్ తో పాటు టైర్ 2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేయటంతో పాటు తయారీ రంగాన్ని విస్తరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమతుల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఎంచుకున్నారని, ఈ వృద్ధిని సాధించేందుకు అందరూ కలిసిరావాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మెరికాలోని అన్ని ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా.. ఈ అలయెన్స్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివర్లో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయెన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.

# గిరిజనులను ముందుకు నడిపించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల్లో ఉండే గిరిజనులు అభివృద్ధి చెందాలి. ప్రధాని వచ్చినప్పుడు అరకు కాఫీ రుచి చూపించాం.తెదేపా ప్రభుత్వ హయాంలో ఏటా ఆదివాసీ దినోత్సవం నిర్వహించాం. గత ఐదేళ్లలో ఈ దినోత్సవాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. ఆదివాసీలంటే శౌర్యం, సహజ ప్రతిభ, నైపుణ్యం కలిగిన వ్యక్తులు. దేశవ్యాప్తంగా 10.42 కోట్ల మంది గిరిజనులున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 27.39 లక్షల మంది ఉన్నారు' అని చంద్రబాబు తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆదివాసీ మహిళలతో కలిసి నృత్యం చేసిన సీఎం.. అనంతరం డప్పు వాయించారు. ఆ తర్వాత అరకు కాఫీ ఉత్పత్తులను పరిశీలించారు. సీఎం చంద్రబాబు, పలువురు ఎమ్మెల్యేలు కాఫీ రుచి చూశారు. అరకు కాఫీ మార్కెటింగ్ అంశాలపై అధికారులతో సీఎం మాట్లాడి తెలుసుకున్నారు.

**పూర్ణపాడు లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేస్తా..**

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ పరిధిలో గల కొమరాడ మండలంలో ఉన్న పూర్ణపాడు లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకల్లో ఆయన పాల్గని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొమరాడ మండలంలోని దీర్ఘకాల సమస్యగా ఉన్న వంతెన పనులు పూర్తి చేస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడంతో గిరిజన ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలోనే వంతెన 70 శాతం పనులు జరిగాయని ఇప్పుడు కూడా టిడిపి ప్రభుత్వం హయాంలోనే వంతెన పనులు పూర్తి చేస్తామని టిడిపి ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి కూడా గతంలో హామీ ఇవ్వడంపై గిరిజన సంఘాలు, గిరిజన ప్రజలు టిడిపి ప్రభుత్వానికి కఅతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ఏది ఏమైనా వంతెన నిర్మాణం పూర్తయితే తొమ్మిది పంచాయతీల ప్రజలతో పాటు మూడు మండలాల ప్రజలకు అటు ఒడిశా రాష్ట్రం ప్రజలకు ఈ వంతెన ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. వంతెన నిర్మాణం పై ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంపై ఈ ప్రాంత ప్రజలు చంద్రబాబును అభినందిస్తున్నారు. వర్షాలు తగ్గిన వెంటనే వంతెన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే తెలిపారు.

# పార్లమెంట్‌లో ఆసక్తికర సన్నివేశం..

(మొదటిపేజీ తరువాయి)



అగ్రనేతలిద్దరూ ఇలా ఒకేచోట కూర్చున్న ఫొటో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఆగస్టు 12 వరకు జరగాల్సి ఉండగా.. ఉభయ సభలూ నేడు నిరవధికంగా వాయిదా పడ్డాయి. అనంతరం పార్లమెంట్ ఆవరణలో సాయంత్రం 4 గంటల సమయంలో ఈ భేటీ జరిగింది. మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సోఫాలో కూర్చోగా.. పక్కనే కుర్చీలో రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, డీఎంకే ఎంపీ కనిమొళి తదితరులు వరుసగా కూర్చున్నారు. ఎదురుగా మరో సీట్లో రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా ఉన్నారు. ఈ భేటీకి సంబంధించి ఇతర వివరాలేవీ బయటకు రాలేదు. ఇటీవల బంగ్లాదేశ్లో అలకల్లోల పరిస్థితులపై అఖిలపక్ష భేటీలోనూ దాదాపు ఇటువంటి దృశ్యమే ఆవిష్కృతమైంది.

# ఎపిలో భయానక వాతావరణం

(మొదటిపేజీ తరువాయి)



వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. రాళ్లు, రాడ్లు, కత్తులతో గ్రామంలో దాడులు చేస్తున్నారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన కాదు.. రెడ్ బుక్ పాలన చేస్తున్నారని అన్నారు. ఏపీలో లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్నారు. ఏపీలో జరుగుతున్న హత్యల్లో చంద్రబాబు, లోకేష్‌లను ముద్దాయిలుగా చేర్చాలన్నారు. కేవలం ఆధిపత్యం కోసమే దాడులకు తెగబడుతున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. కావాలనే భయానక వాతావరణం సృష్టిస్తున్నారని.. ఇదెక్కడి పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతారామపురంలో హత్యకు గురైన సుబ్బారాయుడు కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ క్రమంలో వారి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ..'రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది. మారణహోమం సృష్టించే పాలన చేస్తున్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన అమలు చేస్తున్నారు. ఉళ్లలో ఆధిపత్యం కోసం వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్నారు. పోలింగ్ బూత్‌లో ఏజెంట్‌గా కూర్చున్నాడని చంపేశారు. పోలీసుల సమక్షంలోనే పెద్దసుబ్బారాయుడిని చంపేశారు. సుబ్బారాయుడి భార్యపై కూడా దాడి చేశారు. పోలీసుల ఎదుటే నిందితులు ఉన్నా ఎందుకు పట్టుకోలేదు?. నిందితులు పారిపోవడానికి పోలీసులు సహకరించారు. ఎవరి ప్రోద్భలంతో పోలీసులు నిందితులకు సహకరించారు. ప్రతీచోటా ఇలాంటి ఘటనలే జరుగుతున్నాయి. నిందితుల కాల్ డేటా చూస్తే ఎవరు చేయించారో తెలుస్తుంది. హత్య చేయించిన వారిని కూడా జైల్లో పెట్టాలి. హత్య జరిగిన తర్వాత గ్రామానికి అడిషనల్ ఫోర్స్ ఎందుకు పంపలేదు?. హత్య చేసిన వారిని ఎందుకు పట్టుకోలేదు. ఇంత జరుగుతున్నా అదనపు బలగాలు ఎందుకు రాలేదు?. తుపాకులు, కత్తులు, రాడ్డు, కర్రలతో దాడులు చేస్తున్నారు. చంద్రబాబు, నారా లోకేష్ అండదండలతో ఎస్ఐ సమక్షంలో నరికేశారు. టీడీపీ ఎమ్మెల్యేలు మీటింగ్స్ పెట్టి చంపండి అంటూ చెబుతున్నారు. ఈ హత్యల్లో చంద్రబాబు, లోకేష్‌లను కూడా ముద్దాయిలుగా చేర్చాలని అన్నారు.

# జయబచ్చన్‌కు మళ్లీ కోపం..

**న్యూఢిల్లీ,ఆగస్టు 9 :** రాజ్యసభ ఎంపీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలు జయా బచ్చన్ మరోమారు కోపానికి వచ్చారు. తన పేరును పదేపదే జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం తెలిపారు. మహిళలకు సొంతంగా పేర్లు ఉండవా అంటూ ప్రశ్నించారు. ఆమెకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా మద్దతుగా నిలిచారు. మరోసారి జయా బచ్చన్ పేరును జయా అమితాబ్ బచ్చన్‌గా రాజ్యసభ ఛైర్మన్ జగ దీప్ ధన్ఖడ్ సంబోధించడంపై ఆమె తీవ్ర అభ్యం తరం వ్యక్తంచేశారు. దీనిపై దన్ఖడ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ..నాకు పాఠాలు చెప్పొద్దు అని స్పందించారు.

# నేడు ఎమ్మెల్యే బత్తుల పర్యటన



**కోరుకొండ, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** కోరుకొండ మండలంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శనివారం పర్యటించనున్నారని కోరుకొండ మండల జనసేన పార్టీ కన్వీనర్ అడ్డాల శ్రీని వాస్, కో కన్వీనర్ ముక్క రాంబాబు తెలియజేశారు. శనివారం ఉదయం 9 గంటల నుండి కోరుకొండ మండలంలో రాజవరం, కనుపూరు, గాదరాడ, నర్సాపురం, జంబూపట్నం గ్రామాల్లో గల సచివాలయాల సందర్శనకు రాజా నగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హాజంˇవుతారని తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నాయ కులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఈకార్యక్రమానికి హాజరు కావలసిందిగా వారు కోరారు.

# స్వాతంత్ర్య వేడుకలు..

**అమరావతి,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర, జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య వేడుకల నిర్వహణపై ఏపీ సాధారణ పరిపాలన శాఖ ప్రొటోకాల్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించే వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపింది. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఉదయం 9 గంటలకు సీఎం ఆవిష్కరిస్తారని, జిల్లా స్థాయిలో మంత్రులు పతాకావిష్కరణ చేస్తారని తెలిపింది. ఈ మేరకు వేడుకల్లో పాల్గొనే మంత్రులు వివరాలను వెల్లడించింది. కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జాతీయ జెండాను ఎగురవేస్తారని, అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలెక్టర్ దినేశ్‌కుమార్ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపింది. జిల్లాల్లో పాల్గొనే మంత్రుల వివరాలను వెల్లడించింది. శ్రీకాకుళం- అచ్చెన్నాయుడు, విజయనగరం- కొండపల్లి శ్రీనివాస్, పార్వతీపురం మన్యం- గుమ్మిడి సంధ్యారాణి, విశాఖపట్నం- అనగాని సత్యప్రసాద్, అనకాపల్లి- వంగలపూడి అనిత, తూర్పుగోదావరి- కందుల దుర్గేశ్, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ- వాసంశెట్టి సుభాష్, పశ్చిమగోదావరి- నిమ్మల రామానాయుడు, ఏలూరు- కొలుసు పార్థసారథి, కృష్ణా- కొల్లు రవీంద్ర, గుంటూరు- నారా లోకేశ్ పల్నాడు- నాదెండ్ల మనోహర్, బాపట్ల- గొట్టిపాటి రవికుమార్, ప్రకాశం- డోలా బాలవీరాంజనేయస్వామి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు-పి. నారాయణ, చిత్తూరు- సత్యకుమార్, కడప- ఎన్ఎండీ ఫరూక్, అన్నమయ్య- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, తిరుపతి- ఆనం రామనారాయణరెడ్డి, నంద్యాల- బీసీ జనార్దన్‌రెడ్డి, కర్నూలు- టీజీ భరత్, అనంతపురం- పయ్యావుల కేశవ్, శ్రీ సత్యసాయి- సవితలు జెండా ఆవిష్కరణలో పాల్గొంటారు.

# ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు జరగాలి..!

(మొదటిపేజీ తరువాయి)

మేజర్ పంచాయతీలకు రూ.250 నుంచి రూ.25వేలకు పెంచినట్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకూ ఇదే విధంగా నిధులు ఇస్తామన్నారు. పంద్రాగస్టున పాఠశాలల్లో డిబేట్, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు.. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి.. బహుమతులు ఇవ్వాలి. ఆగస్టు 15న పాఠశాలల్లో స్వాతంత్ర్య సమరయోధులను, రక్షణ రంగంలో పని చేసిన వారిని, పారిశుద్ధ్య కార్మికులను సత్కరించాలి. పిల్లలందరికీ చాక్లెట్లు, బిస్కెట్లు ఇవ్వాలని పవన్ సూచించారు.

# అక్రమాల బారి నుంచి ప్రజల్ని కాపాడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## చిలకలూరిపేట మున్సిపల్ అధికారులతో ప్రత్తిపాటి పుల్లారావు సమీక్ష



**చిలకలూరిపేట ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లుగా అంతుదరి లేకుండా సాగిపోతున్న భూ అక్రమాలు, పెద్దఎత్తున సాగుతున్న అడ్డగోలు రిజిస్ట్రేషన్లను ఆపి ప్రజలు నష్టపోకుండా చూడాలన్నదే ప్రభుత్వం ఉద్దేశంగా తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్ర మంత్రివర్గం 22ఏ జాబితాలోని భూముల రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేసినా, అక్రమ లేఅవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నా అదే కారణమన్నారాయన. ఇది గిట్టని వైకాపా నాయకులు వారి హయాంలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేసిన వాళ్లు, అడ్డగోలుగా భూ లావాదేవీలు నిర్వహించిన వారు ప్రభుత్వంపై, అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, అయినా చర్యలపై వెనకడుగు వేసేది లేదన్నారు. మరీ ముఖ్యంగా ప్రభుత్వం, అసైన్డ్ భూములను కొట్టేసి వేసిన వెంచర్ల విషయంలో ఎవర్ని వదిలిపెట్టే ప్రసక్తే ఉండదన్నారాయన. శుక్రవారం చిలకలూరిపేట పురపాలక కార్యాలయంలో ప్రత్తిపాటి పుల్లారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పట్టణ ప్రణాళిక, శానిటరీ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో పలు అంశాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందదర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని పరిస్థితి చిలకలూరిపేటలోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై పట్టణ పరిధిలో ఎక్కడా అనధికార లేఅవుట్లు ఉండటానికి వీల్లేదని హెచ్చరించారు. వ్యవసాయ భూమి 12 సెంట్లపైనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటే చిలకలూరిపేటలో 2, 3 సెంట్లు కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారికంగా ఎన్ని లేఅవుట్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదన్నారు. ఎకరమైనా, 2 ఎకరాలైనా అధికారికంగా ఉండాలని, వాటికి రహదారుల వంటి సౌకర్యాలు ఉండాలన్నారు. అనధికారికంగా వేసిన లేఅవుట్ల కారణంగా పట్టణం అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండా పోతుందన్నారు. అనధికార లేఅవుట్లు వేసి 33 శాతం మున్సిపాలిటీకి కడుతున్నారని, అక్కడ రహదారులు, దీపాలు, మురుగుకాల్వలు, తాగునీరు కూడా రాదన్నారు. గత ఐదేళ్లలో చిలకలూరిపేటలో ఒక్క లేఅవుట్ కూడా అధికారికంగా ఉంది లేదని.. మొత్తం అనధికార లేఅవుట్లేనని వివరించారు. అందులో కొనుగోలు చేసిన వారు ఎప్పటికీ



ఇల్లు కట్టుకోలేరని... వసతులు రావన్నారు. కొన్నిచోట్ల ఎకరానికి 80సెంట్లు విక్రయిస్తున్నారని, అక్కడికి వెళ్లేందుకు సరైన రహదారి కూడా ఉండట్లేదని, ఆ పరిస్థితులు మారాలన్నారు. అలానే సచివాలయాల పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి వాటన్నింటినీ కమిషనర్ తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందన్నారు. అందుకనే నెలలో 4-5 సచివాలయాలను సందర్శిస్తానని, అక్కడికి స్థానిక ప్రజలను పిలిచి అక్కడ సమస్యలు ఏం ఉన్నాయి, వాటిని పరిష్కారం చేయాల్సిన బాధ్యత స్థానిక సచివాలయ సిబ్బందిపైనే ఉంటుందన్నారు. రహదారులను శుభ్రం చేయడంతోపాటు డంపింగ్ చేసే విషయంలో చంద్రబాబు ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. శానిటేషన్ నిర్వహణలో ఫిర్యాదులు రావడానికి వీల్లేదన్నారు. ఎక్కడ కూడా వీధి దీపం పోయిందనే ఫిర్యాదు రాకూడదన్నారు. దోమల



బెడద వీలైనంత వరకు తగ్గించాలని, అందుకు అనుగుణంగా ఫాగింగ్ చేయాలన్నారు. వీలైనంత వరకు ట్రాఫిక్కు ఆటంకం లేకుండా వెనక్కి పెట్టుకోవాలని దుకాణదారులకు సూచించారు. పట్టణంలో ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ఉన్నంతవరకు ఎలాంటి అద్దెలు చెల్లించకుండా వాడుకోవచ్చని, జాతీయ రహదారి సర్వీస్ రోడ్‌లో కూడా అద్దెలు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అనధికార కుళాయిల విషయంలో చర్యలు అవసరమని సూచించారు ప్రత్తిపాటి. కొత్త కనెక్షన్ కోసం కావాలంటే అప్లై చేసుకోవాలని చెప్పాలని, వాటిని ఇప్పించేందుకు చర్యలు తీసుకుందామన్నారు. ఎక్కడ దీపం పోయినా తక్షణమే వేయాలన్నారు. అదేవిధంగా శానిటేషన్ వర్కర్లు ఎక్కడ పనిచేయకపోయినా మున్సిపల్ అధికారులదే బాధ్యతని తెలిపారు. పౌరసేవలకు అవసరమైన నిధులను తాము సమకూరుస్తామని చెప్పారు. పౌరుగుసేవల సిబ్బందిలో ఎవరు పనిచేయకపోయినా తొలగించే హక్కు అధికారులకు కల్పిస్తున్నామన్నారు. శానిటేషన్ మేస్త్రీ అయినా వర్కర్ అయినా పని చేయాల్సిందేనని నిష్కర్షగా తేల్చిచెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం తాగునీటి సమస్య రానివ్వబోమని అన్నారు. కొత్త పింఛన్ల మంజూరుకు ఏ సమయంలోనైనా ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉదయం 10 గంటల్లోగా డంపింగ్ కూడా పూర్తి చేయాలన్నారు. పట్టణంలో ఎక్కడ చెత్తచెదారం కనిపించినా చర్యలు తప్పవన్నారు. సచివాలయాల పరిధిలో సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు

## పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు సీతారాంపురం తండాను ఆకస్మిక తనిఖీ



**పల్నాడు , ఆగస్టు 9(ఆంధ్రపత్రిక):** ఈ సందర్భంగా ఆయన తండా వాసులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. తండావాసులు మాట్లాడుతూ ముఖ్యంగా డ్రైనేజీ , మంచినీళ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు అవసరాన్ని వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ విడుదలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యక్షంగా తండలోని డ్రైన్లను పరిశీలిం చారు. అనంత బొల్లాపల్లి మండలం వెల్లటూరులో గల గురుకుల పాఠశాలను తనిఖీ చేసి పిల్లలతో ఎలా చదువుకుంటున్నారు మరియు బోధన విధానాలను గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ గదిలో పరిశీలించారు.. మరింత శుభ్రంగా ఉంచాలని సూచించారు. హాస్టల్ గదులలో బల్బులు మరింత ప్రకాశం అంతగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పంచాయతీ సెక్రెటరీ ఆదేశిం చారు. పలువురు పిల్లలతో పాఠ్యాంశాలు చదివించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి లోతేటి వరలక్ష్మి, మరియు మండల రెవెన్యూ అధికారి సుధాకర్ పాల్గొన్నారు.

## నేటి నిజం కావ్యాన్ని ఆవిష్కరించిన ప్రముఖ కవి సౌభాగ్య



**అద్దంకి ఆగస్టు 9(ఆంధ్రపత్రిక):** చెన్నుపాటి రామాంజనేయులు రాజ్యలక్ష్మి వైవాహిక స్వర్ణోత్సవ వేడుకలు శుక్రవారం కేపిహెచ్ బి కాలనీలోని శ్రీ కన్య రెస్టారెంట్ లో ఘనంగా జరిగింది.సభకు శతాధిక గ్రంథకర్త ప్రముఖ కవి పి.సౌభాగ్యఅధ్యక్షత వహించారు.సౌభాగ్య తన అధ్యక్ష తొలిపలుకలలో నేటి నిజం గ్రంథం ప్రజల సమస్యల్ని పరిష్కారాన్ని చూపించే గొప్ప గ్రంథం అన్నారు వేమన శతకం లాంటి ప్రజా సాహిత్య మన్నారుప్రముఖ సినీ నటుడు తిలక్ మాట్లాడుతూ .అమెరికాలో రామాంజ నేయులుతో తనకు పరిచయం అయిందన్నారు.నేటినిజం పుస్తకం లో రక్త కన్నీరు డైలాగులు కొన్ని చదివి వినిపించారు.ప్రముఖ కవి బీరం సుందరరావు నేటినిజం గ్రంధ సమీక్ష చేశారు.ఆధునిక సమాజంలో నిత్యం జరిగే సుఘటనలను తనదైన విమర్శనా పద్ధతిలో పద్య రచన సాగింది అన్నారు. ఏపిటియఫ్ తెలంగాణ పూర్వ అధ్యక్షుడు కె వేణు గోపాల్ ప్రసిద్ధ అనువాద రచయిత అనిశెట్టి శంకర్ కథా రచయిత్రి తుర్లపాటి లక్ష్మి ప్రసంగించారు.ఎన్.వి.రాఘవయ్య చెన్నుపల్లి నాగేశ్వరరావు మాట్లాడారు.రామాంజనేయులు శిష్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సత్కరించారు. చెన్నుపాటి కుమారులు చైతన్య డాక్టర్ నవీన్ అతిథులను ఘనంగా సత్కరించారు.

## జిల్లాలో రాజమండ్రి కొవ్వూరు డివిజన్లోని తహసిల్దార్లు

**రాజమహేంద్రవరం, ఆగస్టు 9(ఆంధ్రపత్రిక):**తూర్పుగోదావరి జిల్లాకు కేటాయించిన తహసీల్దార్లను వివుడ్జ్ పోస్టులలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు...తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ లో ..పరిపాలనాధికారి, కలెక్టరేట్ – పి హెచ్ జి ఆర్ పాపారావు...పరిపాలన విభాగం కలెక్టరేట్, సూపరింటెండెంట్ – జి.ఎ.ఎల్.ఎస్.దేవి సూపరింటెండెంట్, భూముల విభాగం, కలెక్టరేట్, ఎమ్ డి. మగ్బూద్ అలీ

**రాజమహేంద్రవరం డివిజన్. రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయం**

డివిజనల్ పరిపాలన అధికారి – ఎం. సుజాత....డబ్ల్యూ ఎల్ రమణి, తహశీల్దార్, బిక్కవోలు, తహశీల్దార్, కోరుకొండ – వి సుస్వాగతం ,తహశీల్దార్, గోకవరం – వై. సరస్వతి,తహశీల్దార్, కడియం – కె. పోసి బాబు, తహశీల్దార్, రాజమహేంద్రవరం అర్బన్ – జె.వి.ఆర్.రమేష్....

**కొవ్వూరు డివిజన్ :** సబ్ కలెక్టర్, కొవ్వూరు కార్యాలయం డివిజనల్ పరిపాలన అధికారి– – జి.ఎస్.ఎస్.జవహర్ బాజీ,తహశీల్దార్, చాగల్లు – మెరికమ్మ మెరిపె,తహశీల్దార్, నిడదవోలు – బి. నాగరాజు నాయక్,తహశీల్దార్, పెరవలి – డి. అచ్చుత కుమారి, తహశీల్దార్, తాళ్లపూడి – బి.రవీంద్ర నాధ,తహశీల్దార్, కొవ్వూరు – జి.కనక రాజు,తహశీల్దార్, ఉండ్రాజవరం – పి.ఎన్.డి. ప్రసాద్,కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రత్యేక తహసీల్దార్ (కె ఆర్ ఆర్ సి) – ఎం. రామ కృష్ణ...

## ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన తిరువూరు నూతన సిఐ కె గిరిబాబు



**తిరువూరు ఆగస్టు 9( ఆంధ్రపత్రిక):** తిరువూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కె.గిరిబాబు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కె.గిరిబాబు ఉద్దేశించి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యాలయంలో అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడానికి కృషి చేయాలని. విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని కోరారు. నూతన సీఐ గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. గిరి బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ ఎస్సై అనిల్ కుమార్



**చిలకలూరిపేట ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై గా నూతన బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్.

ఈ సందర్భంగా మాజీమంత్రి శాసనసభ సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ను పుష్పగుచ్చంతో రూరల్ ఎస్సై అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు.

# అసత్య ప్రచారం తగదు



**విజయవాడ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** విజయవాడ లో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం పడగొట్టేరు, అంబేద్కర్ గారి పేరు తీసేశారు అని వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అసత్య ప్రచారాన్ని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి.సురేంద్ర బాబు దీనిని తీవ్రంగా ఖండిస్తూన్నారు.అంబేద్కర్ విగ్రహాన్ని గాని ,పేరుని గాని ఎవరు కనీసం టచ్ కూడా చెయ్యలేదు. కేవలం దళిత వ్యతిరేకి, పెత్తనదారి జగన్ మోహన్ రెడ్డి పేరుని మాత్రమే తొలగించారు. అంతే కాని సాక్షి చెపుతున్నట్లు బాబాసాహెబ్ విగ్రహానికి ఎలాంటి హాని జరగలేదు, ఎలాంటి అవమానం జరగలేదు. అసత్య ప్రచారాలు చెయ్యడం, ప్రతిదీ రాజకీయం చెయ్యడం. వైఎస్ఆర్ పార్టీ కి, సాక్షి కి అలవాటు గా మారింది.రాష్ట్ర లో ఉన్న ప్రతి అంబేద్కరిస్టు, ప్రజా వాదుల అందరూ కూడా జగన్ మోహన్ రెడ్డి అసత్య ప్రచారాన్ని, నీచమైన రాజకీయాలను గ్రహించాలి అందరికీ విజ్ఞప్తి చేస్తూన్నాము.రాబోయే కాలంలో వైఎస్ఆర్ పార్టీ అంబేద్కర్ విగ్రహాలు, దళితులను, మైనారిటీ లను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చెయ్యాలి అని ప్రయత్నాలు చేస్తుంది.

దీనిని చంద్రబాబు గ్రహించి తగిన జాగ్రత్తలు తీసుకో వాలి అని ఎస్ఎస్డి తరుపున విజ్ఞప్తి చేస్తున్నాము.ఎటి పరిస్థితు ల్లోను బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పక్కన జగన్ పేరు పెట్టవద్దు అని ప్రభుత్వానికి తెలియ జేస్తూన్నాము.నిజాంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానం పరిసిన వ్యక్తి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి.ఎలా అంటే విదేశీ విద్యకు అంబేద్కర్ గారి పేరు తీసి , తన పేరు పెట్టుకొని , అంబేద్కర్‌ని అవమాన పరిసిన వ్యక్తి జగన్. దళితుల ను చంపిన వారిని, దళితులను అవమాన పరిచిన వారిని , దళితుల భూములు దోచుకున్న వారిని తన పక్కన పెట్టుకొని, అంబేద్కర్ వారసులను అవహేళన చేసిన వ్యక్తి జగన్, అంబేద్కర్ పేరు జిల్లా కి పెడతాను అని చెప్పి రాష్ట్రంలో కులాలు మధ్యన గొడవలు పెట్టిన వ్యక్తి జగన్, అంబేద్కర్ వారి పేరుతో రాజకీయం చేసి దళితులను మోసం చేసి పార్టీ వైఎస్ఆర్ పార్టీ. అందుకే జగన్ మోహన్ రెడ్డి నీచమైన రాజకీయాలకు దళితుల ఎవరు వత్తాసు పలక వద్దు అని దళిత జాతికి విజ్ఞప్తి చేస్తున్నాము.జగన్ పేరు ని తొలగిస్తే ,ఏదో జరిగి పోయినట్లు మాట్లాడుతున్న వైఎస్ఆర్ పార్టీ దళితుల నాయకుల తీరును ఎస్ ఎస్ డి తీవ్రంగా తప్పు పడుతుంది.

వైఎస్ఆర్ అసత్య ప్రచారాన్ని, సాక్షి అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఎస్ ఎస్ డినాయకులు. పిల్లి.సురేంద్ర బాబు మాజీ–సైనికుడుసమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.రాష్ట్ర కార్యదర్శి యర్రం సుధీర్, ఫణింద్ర కూమార్ మాట్లాడటం జరిగింది.

## నడుపూరులో ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభించిన కాగిత



**పెడన,ఆగస్టు 9(ఆంధ్రపత్రిక):** పెడన మండలం నడుపూరు గ్రామంలో శుక్రవారం నాడు ఉచిత పశువైద్య నిర్వహించారు. పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భకోశ వ్యాధులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చీర్ల అనూష పెడన ఏరియా సహాయ సచాలకులు డా.కే బాబురావు మండల పశువైద్య శాఖాధికారి డా.ఎం అల్తాఫ్ హుస్సేన్ గూడూరు మండల పశు వైద్య శాఖ అధికారి విజయకుమార్ జిల్లా పశువైద్య శాఖ అధికారి డా. హరిత ఇతర సహాయకులు టిడిపి నాయకుడు కన్నెపోటి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై సమీక్షా సమావేశం



**తిరువూరు ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**తిరువూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభ మందిరంలో శుక్రవారం గ్రామపంచాయతీ సర్పంచులకు అభివృద్ధి ప్రణాళిక మరియు పాలనా దక్షత పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో ఎంపీడీవో పి.వి. ఎస్ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించి డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉన్న రహదారులు పనులను సత్వరంగా పూర్తి చేయాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టాలని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించాలని గ్రామాల్లోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దల భారతి ఈవో పి ఆర్ డి జి వెంకటరత్నం రిసోర్స్ పర్సన్ బి స్వామి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆర్ రమేష్ పి ఫణి గోపాల్ షేక్ మీరా పాల్గొన్నారు.

## బంటుమిల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఏ గణేష్ కుమార్



**బంటుమిల్లి,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి ఎస్ఐగా ఉయ్యూరు టౌన్ నుంచి బదిలీపై ఇచ్చిన ఏ గణేష్ కుమార్ శుక్రవారంనాడు బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికలకు ముందు కృత్తివెన్ను పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు నిర్వహిం చారు. ఎన్నికల బదిలీల్లో భాగం గా ఉయ్యూరు టౌన్ బదిలీ వెళ్లడం జరిగింది. ఎన్నికల అనంతరం బదిలీల్లో భాగంగా బంటుమిల్లి పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా రావడం జరిగింది.

## సమీక్ష సమావేశానికి సర్పంచులు కార్యదర్శులు



**ప్రత్తిపాడు,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండల పరిధిలోని గ్రామ పంచాయతీల అన్ని గ్రేడుల కార్యదర్శులు మండల వ్యాప్తంగా అందరూ సర్పంచ్లు మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజులపాటు అనగా ఈనెల 12 నుండి 14వ తేదీ వరకు జరగబోయే సమీక్షా కార్యక్రమానికి అందరూ విధిగా హాజరు అవ్వాలని ఈ మేరకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ డేవిడ్ రాజు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు గ్రామాల్లోని పారిశుధ్యం వీధి దీపాలు ఘన వ్యర్థాల నిర్వహణ గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక వంటి అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరగనుందని ఈ సమీక్ష సమావేశానికి సర్పంచులు కార్యదర్శులు హాజరవ్వాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు ఈ సమీక్ష సమావేశం పంచాయతీరాజ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డేవిడ్ రాజు విడుదల చేసిన ప్రకటనలో అన్నారు.

## రావులపాలెం రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన విద్యాసాగర్



**రావులపాలెం ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సి. హెచ్. విద్యా సాగర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో బాధ్య తలు చేపట్టిన ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో సమస్యలపై తనకు గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ద్వారా అవగాహన ఉందని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటానని చెప్పారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి చెడు వ్యసనాలకు బానిసవుతున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి యువత సన్మార్గంలో నడిచేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. గంజాయి వినియోగం, రవాణాను అరికట్టేందుకు ఉన్నతాధికారుల సూచనలతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతామని తెలిపారు.

## చిలకలూరిపేట ఎస్.ఎస్.జడ్పీ హైస్కూల్ కమిటీ చైర్మన్ గా గట్టుపల్లి గోర్కి



**చిలకలూరిపేట, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని పెదనందిపాడు రోడ్ లో ఉన్న ఎస్. ఎస్. జడ్పీ హైస్కూల్ నందు గురువారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఎస్ ఎస్ జెడ్ పి హై స్కూల్ కమిటీ చైర్మన్ గా గట్టుపల్లి గోర్కి, వైస్ చైర్మన్ గా కుంభ నాగేశ్వరరావు, కమిటీ సభ్యులని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే రత్న జ్యోతి, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆదివాసీ బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలి

**ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలి**

**ఆదివాసీ భాష, సంస్కృతి కాపాడాలి**

**ఘనంగా నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.**



**విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**ఆదివాసి బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలని, అందుకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మనం ఎక్కడి నుంచి వచ్చాం అన్న దాని కంటే, ఏమి సాధించాం అన్నదే ముఖ్యమని, ఆదిశగా గిరిజన విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్ తరాలుకు ఆదర్శంగా ఉండాలని ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ పరిపాలన అధికారి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆదివాసీలుగా పుట్టిన అనేక మంది ప్రముఖులు అయ్యి చాలా సాధించి, చరిత్రలో వారి కొరకు కొన్ని పేజీలు కేటాయించుకున్నారని, అదే తరహాలో గిరిజన విద్యార్థులైన మీరందరూ లక్ష్యాలు నిర్ణయించుకొని సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువు ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి చేరగలమన్నారు. మన పూర్వీకులను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. యువత వలన మాత్రమే సమాజంలో మార్పు వస్తుందన్నారు. ముందుగా మనలో మార్పు ద్వారా సమాజ మార్పును కోరుకోవాలన్నారు. గిరిజన విద్యార్థుల చదువుతున్న పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, సాధారణ పాఠశాలలోను వారికి మౌలిక సదుపాయాల అందించే దిశగా ఈ ఏడాది ఆచరణ ప్రణాళిక ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు పట్ల ప్రభావితం కాకుండా నిర్దేశించుకున్న లక్ష్యసాధన దిశగా దృష్టి సారిస్తే మంచి ఫలితాలు సాధ్యమై ఉన్నత స్థానాలను అధిరోహించడం జరుగుతుందన్నారు. ధైర్య సాహసాలు గల ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాల్లో ఉంటూ ఏ సమా జం నుంచి మనం వచ్చామో వారిని అభివృద్ధి చేసే దిశగా ఎదగాలని సూచించారు. స్వాతంత్ర సమరయోధులైన మన పూర్వీకులను మనం గుర్తు చేసుకుని నివాళు లర్పించు కుంటున్నామన్నారు. గిరిజనులను సైన్యముగా చేసుకుని అల్లూరి సీతారామరాజు పోరాడారన్నారు.

అంతకుముందు కార్యక్ర మంలో పాల్గొన్న గిరిజన విద్యార్థులు కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఆదివాసి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, గిరిజన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**విశాఖ జిల్లా కేంద్రంలోని ఎంవిపి కాలనీలో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి వసతులపై విద్యార్థుల. తో మాట్లాడారు . హాస్టళ్లలోని వసతుల పట్ల, అధికారులు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? లేదా అని ఆరా తీశారు. బియ్యం స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ట్ మాట్లాడుతూ, వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతి రోజూ భోజన మెనూను కచ్చితంగా పాటించాలని లేకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. భోజనం నాణ్యతా విషయంలో కచ్చితంగా ఉండాలని, విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలన్నారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులకు విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, హాస్టల్ వార్డెన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ గణపతి ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో**

# మంత్రి సుభాష్, ఎమ్మెల్యే గిడ్డి



**అయినవిల్లి,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**కుడిపూడి బుజ్జిచే నూతనగా ముక్తేశ్వరంలో శ్రీ గణపతి ఎంటర్ప్రైజెస్ వ్యాపార షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరియు పి.గన్నవరంనియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ,పి.గన్నవరం నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు, మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రమణ్యం, రాష్ట్ర శెట్టిబలిజ సాధికారిక అధ్యక్షులు కుడిపూడి సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎంపీటీసీ సభ్యులు సుబ్బరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాసరావు, వార లక్ష్మీ నరసింహ రామ్, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు, గుమ్మడి వెంకటేశ్వరరావు, అక్కి శెట్టి దుర్గారావు, కమ్ముజు రాంప్రసాద్, శ్యామ్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## కోరుకొండ తహసీల్దారుగా సుస్వాగతం బాధ్యతలు



**కోరుకొండ, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** కోరుకొండ తహసిల్దార్‌గా వి.సుస్వాగతం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా కోరుకొండ తహసిల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తిం చిన రాజ్యలక్ష్మి తిరిగి సొంత జిల్లాకు బదిలీపై రిలీవ్ ఇవ్వడంతో స్థానంలో డిప్యూటీ తహసిల్దార్ నరేష్ ఇంతవరకు ఎఫ్ఎసి బాధ్యతలు నిర్వర్తించారు. నందిగామ జిల్లా కందికచర్ల బదిలీపై కోరుకొండ వచ్చారు. ఎన్నికల ముందు ఆయన రాజ మహేంద్రవరం అర్బన్ తహసిల్దార్‌గా పనిచేసారు.నూతన తహసిల్దార్ సుస్వాగతంల ను కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ నరేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరిబాబు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోకవరం తహసీల్దారుగా సరస్వతి బాధ్యతలు



**గోకవరం, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** గోకవరం తహసిల్దార్‌గా వై.సరస్వ తి శుక్రవా రం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా గోకవరం తహసిల్దార్‌గా బాధ్యతలు ర్వర్తించిన హేమ కుమారి తిరిగి సొంత జిల్లాకు బదిలీపై రిలీవ్ ఇవ్వడంతో ఆస్థానంలో డిప్యూటీ తహసిల్దార్ అంబటి రజని ఇంతవరకు ఎఫ్ఎసి బాధ్యతలు నిర్వర్తించారు. సరస్వతి నూతన తహసిల్దారుగా బదిలీపై గోకవరం వచ్చారు. నూత న తహసిల్దార్ సరస్వతిని కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ అంబటి రజిని, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ముత్యాలపల్లిలో ఘనంగా**

# చండీ హోమం



**మొగల్తూరు, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో ఏం చేస్తున్న శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం నందు శుక్రవారం ఉదయం ఆలయ చండీ హెూమం నిర్వాహకులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి అచ్యుత రామారావు శర్మ చండీ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. చండీ హెూమంలో శ్రీశ్రీశ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు కొల్లాటి సోమరాజు-ధన కుమారి దంపతులు కూర్చుని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.శుక్రవారం అమ్మవారి ఆలయానికి దర్శించుకున్న భక్తులు అనంతరం చండీ హెూమం కూడా భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పంచాయతీ నిధులు పెంపు

**మండల జనసేన యూత్ అధ్యక్షుడు రాంబాబు హర్షం**



**మొగల్తూరు,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** ఆంధ్ర రాష్ట్రంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించడం పట్ల మొగల్తూరు మండల జనసేన పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఉప్పులూరి వెంకట రామారావు (రాంబాబు) హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మా "ఆంధ్రపత్రిక ప్రతినిధి"తో మాట్లాడారు.

గ్రామ పంచాయతీల ద్వారా స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు రూ 100, రూ 250 ఇచ్చే మొత్తాలను రూ 10 వేలు, రూ 25 వేలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని రాంబాబు తెలిపారు. మైనర్ పంచాయతీలకు రూ 100, మేజర్ పంచాయతీలకు రూ.250 గత ప్రభుత్వం కేటాయించెదనీ దానిని ప్రస్తుతం డిప్యూటీ సీఎం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు మైనర్ పంచాయతీకి 10 వేలు, మేజర్ పంచాయతీకి రూ 25 వేలు పెంచడం పట్ల ఎన్డీఏ కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాంబాబు తెలిపారు. మొగల్తూరు మండలంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నాయకత్వంలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఎన్డీఏ కూటమి నాయకులు ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు రాంబాబు చెప్పారు.

## కురుసుర పరిసరాల్లో వసతులు మెరుగుపరచండి



**విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**వీఎం ఆర్ డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్, క్షేత్రస్థాయి పర్యటనలో భాగముగా బీచ్ రోడ్లో ఉన్న ఐఎన్ఎస్ కురుసుర సబ్ మెరైన్ టియు-142 యుద్ధ విమాన మ్యూజియం సందర్శించి వాటియొక్క విశిష్టతలను, వివరాలను క్షుణ్ణంగాఅడిగి తెలుసుకున్నారు. కురుసుర సబ్ మెరైన్ మ్యూజియం పరిసరాల్లో పాడైన నడక దారులకు మరమ్మతులు, విద్యుత్ దీపాలను మార్చుట, పచ్చదనం పెంపొందించుట, విషయసూచిక బోర్డులను బాగుచేయుట తదితర పనులను తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదే విదముగా టియు-142 యుద్ధ విమాన మ్యూజియం పరిసరాలను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలను చేశారు.ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రాజు, రామరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మురళి, సహాయక ఇంజనీర్ హసీనా బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు



**దుంబ్రిగుడ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**స్థానిక మండంలోని ఆదివాసీ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆధివాసీ దినోత్సవాని పురస్కారించుకొని స్థానిక పోతంగి పంచాయతీ ఉపాధి హామీ సిబ్బంది సిల్వర్ మొక్కలను నటించారు. గుంటసీమ పంచాయతీ కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక డుంబ్రిగుడ ఎస్ఐ సంతోష్ కుమార్ గిరిజన యువతకు వాలీబాల్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు విక్రయలు చట్ట విరుద్దమన్నారు. వాటి జోలికి పోకుం డా వ్యవసాయ పంటలను సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. అలగే మండల కేంద్రంలో ఆధివాసి ట్రస్ట్ ఆధ్వర్యన గిరిజనులు అడ్డాకు ల గిడుగులతో ర్యాలీని నిర్వహించారు. కండ్ రూమ్ ప్రాథమిక పాఠశాలలో ప్రదానోపాధ్యా యుడు సంజీవ రావు ఆధ్వర్యంలో విద్యార్థులు దీంస్సా నృత్యలు చేసి సందడి చేశారు. బిర్సాముండా వేశదారణతో విద్యార్థి ఆకాట్టుకున్నాడు. ఈకార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎస్.బాలకృష్ణ. నిరంజన్, తులసిదస్, నాగేశ్వరావు ఉపాధి హామీ సిబ్బంది టీఏ సింహాచలం ఎఫ్ఏలు శాంతకుమారి డాలిమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గౌరిదేవిపేటలో గ్రామ సభ



**ఎటపాక, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**ఎటపాక మండలం గౌరిదేవిపేట గ్రామ సచివాలయంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి సరియం రాజులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో కురిసిన భారీ వర్షాలు, గోదావరి వరదల ఉధృతికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, గ్రామాన్ని గోదావరి వరద చుట్టూ ముట్టిందని బయటికి వెళ్లే పరిస్థితి లేక నానా అవస్థలు పడ్డామని, అయినప్పటికీ వరద సాయం అందించలేదని వరద బాధితులు వాపోయారు. గోదావరి వరద తగ్గిన తర్వాత గ్రామానికి వచ్చిన అధికారులు మా గ్రామానికి దారి ఉందని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరద ఇళ్లను తాకిందని, పనులు లేక ఇంటికి పరిమితమయ్యామని విన్నవించారు. వరద సాయం అందించాలని కోరారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. గ్రామంలోని ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు సకాలంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. సమావేశంలో ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, సచివాలయం కార్యదర్శి సుబ్బయ్య వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మప్రియ గడ్డం ప్రవీణ్, రమేష్, వెంకటేశ్వర్లు, పున్నయ్య, వెంకన్న, శ్యామల, లక్ష్మి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వలేకే స్మృతివనం ధ్వంసం

**- నిందితులపై చర్యలకు డిమాండ్**

**- కోరుకొండలో ఎస్సీలు నిరసన**




**కోరుకొండ, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తుందని, ఓర్వలేకే విజయవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ధ్వంసం చేశారని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కోరుకొండ మండలం గుమ్ములూరు గ్రామ సర్పంచ్ నక్క రాంబాబు విమర్శించారు. కోరుకొండ బస్టాండ్ సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం సాయంత్రం మండలంలోని వివిధ గ్రామాల ఎస్సీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్క రాంబాబు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం గత ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ఏర్పాటు చేస్తే, అక్కడ శిలాఫలకం ధ్వంసం చేయడం దారుణమైన చర్య అన్నారు. ఈవిధ్వంసం జరుగుతుంటే పోలీసు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈసంఘటనలో బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే ఎస్సీలపై దాడులు జరిగాయని, ఇటువంటి సంఘటనలు ఆ పార్టీ ప్రోత్సహిస్తుందాని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటువంటి సంఘటనలపై ఎందుకు స్పందించడం లేదని రాంబాబు ప్రశ్నించారు. రాజకీయ నాయకుల విగ్రహాలు ధ్వంసం చేస్తుంటే రాజకీయ కక్షలు అనుకోవచ్చుని రాజ్యాంగ నిర్మాత పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటు అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఇదే విధానం కొనసాగిస్తే ఎస్సీలంతా సంఘటితమై గుణపాఠం చెప్తామన్నారు. బురుగుపూడి మాజీ ఎంపీటీసీ పిట్టా కృష్ణ మాట్లాడుతూ, అన్ని కులాలు అన్ని మతాలవారు గౌరవించదగ్గ వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఎస్సీలు ఉంటే ఈ ప్రభుత్వానికి చిన్న చూపని, గతంలో తెలుగుదేశం హయాంలో జరిగిన చుండూరు, కారంచేడు వంటి సంఘటనలను ఆయన వివరించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామన్నారు. విజయవాడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ధ్వంసంనకు సంబంధించి నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద కొద్దిసేపు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో కోరుకొండ మండల పరిషత్ కో ఆప్షన్ ఎంపిటిసి గొల్లపల్లి ప్రవీణ్, మండల వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దాసరి ఏసు, గొంతి కేశవ్, తూలూరి గంగరాజు, చెరుకూరి దుర్గారావు,సుబ్బన్న, నల్లల సూర్యరావు, పత్తి సూరిబాబు, కె గణేష్, చెరుకూరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుడు.. అధికార పార్టీ మాజీ ఎంపీపీ



**దుంబ్రిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**స్థానిక మండల కేంద్రంలోని ఎటువంటి ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురి కావాలంటే అధికార అహంకార ఓ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ పాత్ర ఉండవలసిందే... మండల కేంద్రంలోని కూతవేటు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న చాపురాయి జలతరంగిని సమీపంలో ఉన్న నేషనల్ హైవే ఆర్ అండ్ బి గెడ్డ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకొని దుకాణ సముదాయాన్ని నిర్మించుకుంటున్న దృశ్యమే దీనికి నిదర్శనమని మండల ప్రజలు అంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ దారుడు అక్రమంగా స్థలాన్ని ఆక్రమించుకొని దుకాణ సముదాయాన్ని నిర్మించుకునేందుకు పిల్లర్స్ ను వేశారు. నిబంధనలు కు విరుద్ధమని తెలిసిన గె డ్డ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకొని దుకాణాలు నిర్మించుకుంటున్నారు. జాతీయ రహదారి కావడం పక్కనే చాపురాయి జలవిహారి ఉండడంతో కన్నేసిన ప్రభుత్వ స్థలాల కబ్జాదారుడు రెవెన్యూ, పంచాయితీ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా దుకాణాలు నిర్మించుకునేందుకు పనులు ముమ్మరం చేసి ఉన్నారు. ప్రభుత్వ స్థలాల కబ్జా ప్రబుద్ధుడు గతంలోని ఎంపీపీగా చేశారు. అప్పట్లో దుంబ్రిగూడ ప్రధాన కేంద్రంలో ఆర్ అండ్ బి స్థలానికి అనుకొని ఉన్న ప్రభుత్వ మార్కెట్ యార్డ్ కూడా కొంత భాగాన్ని తన ఆధీనంలోనే ఇప్పటివరకు ఉంది. అలాగే చాపరాయి దగ్గరలో ఉన్న ఫారెస్ట్ భూమి కూడా ఆక్రమించుకొని పిల్లర్స్‌లతో నిర్మాణాలు చేపట్టి ఉన్నారు. ఓ ప్రధాన పార్టీలో సీనియర్ నాయకుడుగా కొనసాగుతూ అధికారాన్ని తన చేతులు పెట్టుకొని ప్రభుత్వ స్థలాలు అక్రమణ చేయడంపై స్థానిక ప్రజలు ఆయనపై పలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక రెవిన్యూ ఎన్ఎక్స్పెక్టర్ ఆర్ ఐ హరిని ఆంధ్ర పత్రిక వివరణ కోరగా.. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం చట్ట విరుద్ధమని ఆర్ ఐ హరి తెలిపారు. స్థానికుల ఫిర్యాదుతో ఆక్రమణ స్థలాన్ని పరిశీలించామని పేర్కొన్నారు. తక్షణమే ఆక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని అక్రమదారున్ని హుకుం జారీ చేసినట్లు ఆయన తెలిపారు.


## భూమి కౌలు హక్కు బహిరంగవేలంపాట ప్రకటన

తూ//గో// జిల్లా నందు కోరుకొండ మండలంలో గల ఈ క్రింద ఉదహరించిన షెడ్యూల దాఖలా భూములను. 3 సం//ల కాలపరిమితికి గాను అనగా 2024-25 నుండి 2026-27 వరకు మాత్రం శ్రీ తనిఖీదారు. దేవాదాయశాఖ, రాజమహేంద్రవరం వారి సమక్షమున-ఆలయ కార్యనిర్వహణాధికారి వారిచే బహిరంగవేలంపాటు నిర్వహించబడును. అశక్తిగలవారు పాల్గొనుటకు వీలుగా ఈ ప్రకటన జారీచేయడమైనది.

**షెడ్యూలు**

| వ. నెం. | దేవస్థానం పేరు ఎడ్రస్సు | భూమి వివరములు | | | పాట జరుగు తేది / సమయం | పాట జరుగు ప్రదేశము |
|---|---|---|---|---|---|---|
| | | గ్రామం | ఆర్.ఎస్.నెం. | విస్తీర్ణం యం.నెం | | |
| 1. | శ్రీరామలింగేశ్వర వారి దేవస్థానం. కోటికేశవరం గ్రామం కోరుకొండ మండలం తూ//గో జిల్లా | గాదరాడ | 260/3 | 3-40 | 17-8-2024 శనివారం మధ్యహ్నాం 12-00 గం//లకు | దేవస్థానం వద్ద |

షరా : పూర్తి వివరములు ఆయా గ్రామ రెవిన్యూ కార్యాలయముల నోటీసు బోర్డునందు ప్రకటన కొరకు ఉంచిన కరపత్రములు ద్వారా తెలుసుకొనవలెను.

5-8-2024
కోరుకొండ

కార్యనిర్వహణాధికారి

## వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**నేడు, రేపు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తా**

**సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ**




**తిరుపతి,ఆగస్టు9 ఆంధ్రపత్రిక :** వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండు చేశారు. కేరళ రాష్ట్రంలోని వరద ముంపు ప్రాంతాల్లో శని, ఆదివారం తాను పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రకృతి విలయ తాండవం తో కేరళ రాష్ట్రం వయనాడ్‌లో సుమారు నాలుగు వందల మంది ప్రాణాలు కోల్పోవడం, వేలాది మంది నిరాశ్రయులు కావడం బాధాకరమన్నారు. వరద బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉందన్నారు. వయనాడ్ వరద బాధితులను ఆదుకోవడానికి ఏపీ సీపీఐ ఆధ్వర్యంలో ఒక లారీ బియ్యంతో పాటు దుస్తులు, ఇతర సామాగ్రి పంపుతున్నట్లు నారాయణ ఈ సందర్భంగా తెలియచేశారు. వయనాడ్ బాధితుల కోసం ఏపీ వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి వారికి పంపుతున్నా మన్నారు. వయనాడ్ వరద బాధితులను ఆదుకోవడానికి చాలా మంది స్వచ్ఛంధంగా ముందుకు రావడం హర్షణీయమన్నారు. అయితే వయనాడ్ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపడం బాధాకరమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం... ఇతర పార్టీలు అధికారంలో ఉండే రాష్ట్రాలకు మరో న్యాయం చేస్తున్నారని నారాయణ ఆరోపించారు. ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో తమిళనాడు, కేరళ రాష్ట్రాలపై మోదీ చాలా వివక్ష చూపుతున్నారన్నారు. ఇలా చేయడం ధర్మం కాదన్నారు. ప్రధానమంత్రిగా ఉన్న వ్యక్తి దేశంలోని అన్ని రాష్ట్రాలకు సమన్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేరళ ఘటనపై నరేంద్ర మోదీ నిష్పక్షపాతంగా, మానవతా దృక్పథంతో వ్యవహ రించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, తిరుపతి నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, సీపీఐ నేతలు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక మార్గము ఉన్నతమైనది






**తిరుపతి,ఆగస్టు9 ఆంధ్రపత్రిక :** జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నప్పటికీ ఆధ్యాత్మిక సాధనకు కొంత సమయం కేటాయించడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందవచ్చునని సిమ్స్ డైరెక్టర్ ఆచార్య ఆర్.వి. కుమార్ అన్నారు. తిరుపతి శ్రీ రామకృష్ణ ఆశ్రమ 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జరిగిన యువజన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సుమారు పదివేల గుండె ఆపరేషన్‌లు నిర్వహించిన తాను కూడా నిరంతరం ఆధ్యాత్మిక సాధనలో కొంత సమయం గడుపుతానని పేర్కొన్నారు. భారతీయ ఆధ్యాత్మిక జీవన విధానం అనేక సమస్యలకు నివారణ మార్గం చూపుతుందని తెలిపారు. వృత్తి, ఉద్యోగ జీవితంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, ప్రతిరోజు కొంత సమయం యోగా, ధ్యానము వంటి వాటికి కేటాయించవచ్చునని విద్యార్థులకు సూచించారు. తిరుపతి రామకృష్ణ ఆశ్రమం కార్యదర్శి, స్వామి సూక్రుతానంద స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో ఇంకా స్వామి శశికాంతానంద (రాజమహేంద్ర వరము), స్వామి అనుపమానంద (కడప), స్వామి మంగళనా ధానంద(కర్ణాటక), డాక్టర్ భువనేశ్వరి దేవి( టీటీడీ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, తిరుపతి) ఆత్మవిశ్వాసము, మానవీయ విలువలు, మానసికంగా దృఢంగా ఉండడం ఎలా? అనే అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్వామి సత్వస్థానంద, ఆచార్య పీవీ రెడ్డి, శతావదాని ఆముదాల మురళి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా, డాక్టర్ గాయత్రి మనోహర్ బృందం ప్రదర్శించిన కుచోలోపాఖ్యానం నృత్య రూపకం ఆకట్టుకుంది.

## సోమల తహసీల్దార్‌గా బెన్ని రాజ్..



**సోమల, ఆగస్టు9 అంధ్రపత్రిక:** పుంగనూరు నియోజకవర్గం సోమల మండలంలో ఎన్నికల ఫలితాలు అనంతరం నూతన తహశీల్దార్‌గా బెన్ని రాజ్ పదవిభాధ్యతలును శుక్రవారం స్వీకరించారు. కార్యాలయం సిబ్బంది సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది తో మాట్లాడుతూ ప్రజలు తమ తమ సమస్యలతో కార్యాలయం వచ్చు భాదితులుతో మమేకంతో మెలగాలని సూచించారు. సత్వరం వారి సమస్యలును పరిష్కరించ వలెనని తెలిపారు. మీ కు ఏమైనా అవగాహన లేకుంటే అలాంటి సమస్యలుంటే తక్షణంపై అధికారులుకు తెలియ జేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.టి.రామ మూర్తి ,ఆర్.ఐ.శుభుక్తుల్లా విఆర్ ఓ లు మరియు వి.ఆర్.ఏ లు సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతికి వైఖానస ఆగమ శాస్త్రమే ప్రమాణం

**తిరుమల, ఆగస్టు9 ఆంధ్రపత్రిక :** తిరుమల శ్రీ వేంకటటేశ్వర స్వామివారి ఆరాధన విధానానికి శ్రీ వైఖానస మహర్షి రచించిన వైఖానస భగవత్ శాస్త్రం మూలమని పండితులు పేర్కొన్నారు. తిరుమల ఆస్థాన మండపంలో శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ, టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ వైఖానస మహర్షి శిష్యులలో ఒకరైన శ్రీ కశ్యప మహర్షి తిరు నక్షత్రోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ వైఖానస సభ కార్యదర్శి శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ విద్యార్థులు వైజ్ఞానిక దృక్పథంతో శాస్త్రాధ్యయనం చేసి సమాజానికి సేవచేయాలన్నారు. శ్రీవిఖనస ట్రస్టు కార్యదర్శి ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ, ఆలయ సంస్కృతికి ఆధారమైన ఆగమశాస్త్రాల పరిరక్షణ సమాజం బాధ్యతగా స్వీకరించాలని, జ్ఞానాన్ని అందించిన మహర్షుల జయంతులను పండుగలుగా జరుపుకుంటూ, ఆలయ సాంప్రదాయాలు పాటిస్తూ, భగవద్దర్శనంతో ప్రశాంత జీవనం పొందాలన్నారు. శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ అధ్యక్షులు రాఘవ దీక్షితులు ప్రసంగిస్తూ, పూర్వ కాలంలో అవతరించిన శ్రీ శ్రీ విఖనస మహర్షి, శ్రీ భృగు, శ్రీ అత్రి, శ్రీ మరీచి, శ్రీ కశ్యప మహర్షుల జ్ఞాన ఫలాలు నేటికీ సమాజాన్ని ధర్మమార్గంలో పయనింపజేస్తూ సమాజాన్ని ఆలయ వ్యవస్థతో అనుసంధానం గావించిందని చెప్పారు. మానవాళిని మహోన్నత స్థితికి చేర్చే ఆరాధనా విధానం శ్రీ కశ్యప మహర్షి జ్ఞానకాండ గ్రంథం లో వివరించారని తెలిపారు. ఈ సభలో శ్రీ వేంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం ఆచార్యులు, ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠం అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర పండితులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాస్త్రంలో పురం వాసికి బంగారు పతకం

**- అమెరికాలో ఫెలోషిప్‌కు ఎంపిక**

**-ఉదయ్ దుర్గాప్రసాద్‌పై ప్రశంసల జల్లు**



**హిందూపురం, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** హిందూపురం పట్టణానికి చెందిన ఉదయ్ దుర్గాప్రసాద్ సామాన్య కుటుంబంలో జన్మించి, ప్రతి ఒక్కరూ సాఫ్ట్వేర్, డాక్టర్ ఇతర ఉన్నత చదువులకు పరుగులు తీస్తున్న నేపద్యంలో వ్యవసాయంపై తనకు ఉన్న మక్కువతో వ్యవసాయ శాస్త్రాన్ని చదివి అందులో ఏకంగా బంగారు బతకాన్ని సాధించడంతో పాటు అమెరికాలోని జార్జియా విశ్వవిద్యాలయంలో ఫెలోషిప్ సాధించి అందరి మన్ననలు పొందుతున్నారు. హిందూపురం పట్టణంలోని అన్నదాత సురేష్ , రాజేశ్వరి దంపతుల కుమారుడైన ఉదయ్ మొదటి నుంచి చదువులో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఈ స్థాయికి ఎదిగారు. కర్ణాటక రాజధాని బెంగళూరు లోని మహాత్మా గాంధీ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. వ్యవసాయ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ఉదయ్ దుర్గాప్రసాద్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. దీనికి తోడు వివిధ ఈ యూనివర్సిటీలు పరిశోధన శాస్త్రవేత్తగా ఎంపిక చేసేందుకు నిర్వహించిన పోటీ పరీక్షలకు హాజరై ఉత్తమ మార్కులు సాధించడంతో అమెరికాలోని జార్జియా విశ్వవిద్యాలయం ఉదయ్‌ను పరిశోధనా శాస్త్రవేత్తగా పనిచేసేందుకు నియమిస్తూ లిఖితపూర్వక ఉత్తర్వులను పంపింది. జార్జియా విశ్వవిద్యాలయం ఉదయ్‌కు అన్ని సౌకర్యాలు ఉచితంగా కల్పించడం తో పాటు ఫీజులో కూడా రాయితీ ఇస్తూ ఫెలోషిప్ కింద ప్రతినెలా రూ.2.40 లక్షల ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు వచ్చింది. మొక్కల వ్యాధి నిర్ణయ శాస్త్రంలో పరిశోధనా శాస్త్రవేత్తగా పనిచేసేందుకు అమెరికా ప్రభుత్వం నిర్ణయించి ఉదయ్ ని ఎంపిక చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఉదయ్ దుర్గాప్రసాద్ మాట్లా డుతూ, ఐదు సంవత్సరాలు పాటు అమెరికా ప్రభుత్వం పరిశోధన శాస్త్రవేత్తగా జార్జియా విశ్వవిద్యాలయంలో ఎంపికైనందుకు స్థానికులు అభినందించారు.

## తిరుమలలో ఘనంగా గరుడ పంచమి



**తిరుమల,ఆగస్టు 9 ఆంధ్రప్రత్రిక:** గరుడ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవా రం తిరుమలలో శ్రీమలయప్పస్వామి వారు తమ ఇష్టవాహనమైన గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనసేవ జరిగింది. శ్రీవారి వాహనాల్లోను, సేవకుల్లోను అగ్రగ ణ్యుడు గరుడుడు. ప్రతి ఏడాదీ గరుడ పంచమి ని శుక్ల పక్షం ఐదవ రోజు ఘనంగా నిర్వహి స్తారు. ఈ సందర్భంగా "గరుడ పంచమి" పూజను నూతన దంపతులు తమ వైవాహిక జీవితం ఆనంద దాయకంగా వుండేందుకు, స్త్రీలు తమకు పుట్టే సంతానం గరుడునిలాగా, బలశాలిగా ఉండేందుకు చేస్తారు. గరుడ వాహ నసేవలో అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, సివి అండ్ ఎస్ ఓ శ్రీధర్, ఆలయ డెప్యూటీ ఇఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్య మన సంస్కారాన్ని మన కుటుంబాన్ని కాపాడుతుంది



**శ్రీకాళహస్తి, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** విద్య మన సంస్కారాన్ని మన కుటుం బాన్ని కాపాడుతుందని శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి అన్నా రు. హైకోర్టు, 12వ వాదనపు జిల్లా జడ్జి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్నం లోని లంక మిట్టలో శుక్రవారం మెడిక ల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, పోలీస్,మునిసిపల్ శాఖ అధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, శ్రీకాళహస్తి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్, సిబ్బంది, లంక మిట్ట నివాసులు పాల్గొన్నారు. ముందుగా న్యాయమూర్తి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. న్యాయమూర్తి బేబీ రాణి మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు గిరిజనులకు వారి హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పరిస్థితులలో ప్రతి ఇంట్లోనూ ఆరోగ్యం, విద్య తప్పని సరిగా ఉండాలని, మన ఆరోగ్యం మనమే జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. అలాగే విద్య మన సంస్కా రాన్ని, మన కుటుంబాన్ని కాపాడుతుందని తెలిపారు. బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. మీకేమైనా సమస్య ఉంటే ఒక అర్జీ రాసి కోర్టులో అందించినచో మీకు ఉచిత సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు. అలాగే ఈ మెడికల్ క్యాంపు లంకమిట్టా వాళ్ళు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## శ్రీ మాతమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ దేవస్థానం చైర్మన్



**శ్రీకాళహస్తి ,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తి పట్టణంలోని సున్నపు హరిజనవాడ లో శ్రీ మాతమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా శుక్రవారంపాల్గొన్నారు. ముందుగా ఆలయం కమిటీ సభ్యులు స్వాగతం పలికి మాతమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అనంతరం కమిటీ సభ్యులు శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ధవల గిరి, మని వెంకటేష్, మనోజ్, భక్తులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్‌కు సిపిఐ వినతి పత్రం అందజేత

**తొట్టంబేడు, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత తహశీల్దార్ మధుసూదన్ రావును సిపిఐ మండల కార్యదర్శి రుద్రపాక శ్రీనివాసులు వినతి పత్రాన్ని అందజేశారు. శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి జనమాల గురవ య్య మాట్లాడుతూ మండలంలో గ్రామాల వారిగా భూ సమస్యలు ఎన్నో ఉన్నాయి అని తొట్టంబేడు, కారాకొల్లు, బోను పల్లి, చేమూరు తదితర గ్రామాలలో సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరిం చాలని కోరారు .గత ప్రభుత్వంలో రౌతు సూ ర మాల గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీ 50 కుటుంబాల వారు కి ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకములు ఇచ్చారని ఆ భూమిని నమ్ముకొని నిరుపేదలు ఎండిన డొక్కలతో కూలి నాలి చేసుకొని జీవనం గడుపుతున్నారని అలాంటి భూములను ప్రభుత్వ రికార్డులలో లబ్ధిదారుల పేర్లను రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నష్టపరహారం ఇవ్వకుండా ఎలా మారుస్తారని మండిపడ్డారు వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి మించల శివకుమార్ మాట్లాడుతూ కోనేరు రంగారావు సిఫారసు మేరకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని అదేవిధంగా కారాకొల్లు దళితులకు ఈనాటికీ స్మశాన స్థలం లేదని వారికి స్మశాన స్థలం దారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనంజయలు, బాబు చంద్రశేఖర్ ,మాసారుపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాటలు వింటుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది



**బేతంచెర్ల, ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** బేతంచర్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య, పట్టణ టిడిపి అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, ఆధ్వర్యం లో శుక్రవారం వివేకల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ... బుగ్గన రాజేందర్ నాథ్ రెడ్డి 10 సంవత్సరాల పదవి కాలంలో ఆయన చేసిన అవినీతి అక్రమాలు బెదిరింపులు డోన్ నియోజక వర్గంలో ఎవరిని అడిగినా చెప్తారు. వేలకోట్ల అవినీతి బట్టబయలు అయ్యే సమయం దగ్గర పడుతుండటంతో రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేందర్ నాథ్ రెడ్డి భయంతో అవాకులు చవాకులు పేలుతున్నాడు, నీతిమంతుని మాదిరి మాటలు చెప్తుంటే నవ్వొస్తుంది ఇంకా మాటల గారిడితో ప్రజలను మాయ చేయాలని చూస్తున్నట్లు ఉంది. మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన పిట్ట కథలు చెప్పి జనాన్ని మోసం చేసిన విధానం గుర్తించి ప్రజలు 2024 ఎన్నికల్లో చీ కొట్టి పంపారు. డోన్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేగా ఎన్నికైన కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి నియోజకవర్గంలో ఎలాంటి కార్యక్రమాలు చేస్తున్నది ప్రజలకు తెలుసు, బుగ్గన ఓడిపోయి దిక్కుతోచక ఎక్కడికో పారిపోయిన బుగ్గ నకేం తెలుసు, ఆయన భజనపరులు చెప్పిన మాటలు విని మాట్లాడు తున్నాడు. వాస్తవాలు మాట్లాడిన చరిత్ర బుగ్గన చరిత్రలో లేదు, నిత్యం అబద్ధాలు చెప్పి ఓట్ల కోసం పాటుపడ్డాడే కానీ ప్రజలకు నిజం చెప్పలేదు, డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అక్రమ మైనింగ్ పై ఉక్కు పాదం మోపారు అనుమతు లు లేకుండా ఇష్టం సారంగా దోపిడీ చేస్తున్న అక్రమ మైనింగ్ విషయంలో కఠినంగా ఉన్నారు. ఇది బుగనకు ఇబ్బందికరమైన విషయం ఎందుకంటే అక్రమ మైనింగ్ మొత్తం ఆయన కనుసన్నల్లో జరిగింది. ఇప్పుడు అది ఆగిపోవడంతో అక్ర మర్జనకు గండి పడింది. దీంతో ఆయన వెంట ఉన్న కొద్దిమంది కూడా దూరమవు తారన్న బాధతో కోట్ల పనితీరుపై విమర్శలు చేస్తున్నారు. నియోజకవ ర్గంలో మైనింగ్ పరిశ్రమను కుదేలు చేసిన ఘనత బుగ్గనిది కాదా... ఆయన హాయంలో పెరిగిన పన్నుల కారణంగా మూతపడిన పరిశ్రమలు ఎన్ని ఉన్నాయో నియోజకవర్గ ప్రజలకే కాదు... ఈ పరిశ్రమపై ఆధారపడిన ఇతర రాష్ట్రాల కార్మికులకు సైతం బుగ్గన ధన దాహం గురించి తెలుసు, మైనింగ్ అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సిన నిధులు ఎంత దుర్వినియోగ మయాయో త్వరలోనే బయట పడుతుంది. తన మైనింగ్ అవసరాలకు మాత్రమే రోడ్డు నిర్మించుకొని ఇతర మైన్ యజమానులను , రైతులను ఆ రోడ్డుపై వెళ్లకుండా అడ్డుకున్న ఘనత బుగ్గనిది కాదా. డోన్ నియోజకవర్గం తన సొంత జాగిరి మాదిరి వ్యవహరించి ప్రజలను తన బానిసలుగా చూసినందునే మూడు మండలాలు ప్రజలు ఎన్నికల్లో ఈడ్చి కొట్టిన ఇంకా బుద్ధి రాలేదు , మైనింగ్ అంటే బుగ్గన మనుషులు వాలిపోయి దోచుకున్న సంగతి ఇంకా ప్రజలు మర్చిపోలేదు అలాంటి అక్రమా లను అడ్డుకున్నందుకే చురుకు తగిలి అబద్ధాలు చెప్పడం బుగ్గన ప్రారంభించాడు. మైనింగ్ వ్యవహారాల్లో బుగ్గన చేసిన దోపిడీ అక్రమాలకు కారణంగా సొంత మండలం బేతంచెర్ల లో సైతం జనం ఆయనను తరిమికొట్టిన విషయం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు గుర్తించారని అలాగే డోన్ నియోజకవర్గం లో తన ఉనికి చాటుకోవ డానికి తన వర్గీయులను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టిస్తున్నాడు ప్రధానం గా ప్యాపిలి మండలంలో ప్రశాంతతకు భంగం కలిగించే రీతిలో బుగ్గన వ్యవహరిస్తున్నారు. నిన్నటి వరకు ఆయన హాయంలో నియమించుకున్న పోలీసులే ఉండటంతో వారు కూడా శాంతిభద్ర తలకు విఘాతం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోలేదు, నియోజక వర్గంలో కొత్త పోలీసు అధికారులు వస్తున్నారు వారు వచ్చిన తర్వాత బుగ్గన రెచ్చగొట్టే చర్యలకు చెక్కు పెట్టడం ఖాయం, బుగ్గన కుట్ర చేస్తున్నారని గ్రహించి అనేక గ్రామాల్లో ప్రజలు సంయమనం పాటించారు. వాస్తవంగా ఆయన చేసిన కుట్రలు పండిన పన్నాగాలు ప్రజలు గుర్తించకపోతే భారీ నష్టం జరిగి ఉండేది. కొత్త పోలీస్ అధికారులు వచ్చిన తర్వాత ఎన్నికల అనంతరం జరిగిన అల్లర్లపై విచారించి తగిన చర్యలు తీసుకుంటారు. వాస్తవాలు ఏంటో ప్రజల కు వివరిస్తారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తి కావస్తున్న ఇంతవరకు తాము బుగ్గన అనుచరులపై కానీ వైసీపీ కార్యకర్తలపై కానీ కక్ష సాధింపు చర్యలకు దిగలేదు, అది సరైనది కాదని అలా చేస్తే బుగ్గనకు మనకు తేడా ఉండదని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి హెచ్చరించినందు వలన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కక్ష సాధింపు చర్యలకు దిగలేదని బుగ్గనకు తెలియజేస్తున్నాం, మాకు నియోజకవర్గ అభివృద్ధి, శాంతిభద్రతలు ప్రధానం, కక్ష సాధింపు కాదు, చర్యలు కాదు, బుగ్గన అధికారం కోల్పోయిన ఇంకా రెచ్చగొ ట్టే చర్యలకు పాల్పడుతున్నారు. డోన్ నియోజకవర్గంలో ఏ ఒక్క పనిని ఆపడం కానీ, నిదానంగా పనులు చేయమని కానీ ఎవరు చెప్పలేదు, బుగ్గన హాయంలో ప్రారంభమైన పలు పనుల్లో నాణ్యత లోపించినందున క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు నిర్వహించాలని ఎమ్మె ల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి అధికారులకు సూచించారు. నాణ్య త లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో బుగ్గన అవినీతి బయటపడుతుందని భయపడి పనులు నిలిపి వేసేలా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకొస్తున్నారని నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. నిర్మాణంలో ఉన్న వాటినే కాకుండా నిర్మాణాలు, పనులు పూర్తయిన పనులు నాణ్యత కూడా ఖచ్చితంగా పరిశీలించా లని, ఎమ్మెల్యే కోట్ల అధికారులను కోరారు. దీంతో కాంట్రాక్టర్ల వద్ద లంచం తీసుకొని నాణ్యత గాలికి వదిలేసిన బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతుంది. కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే కానీ ఇతర నాయకులు కానీ ఎవరు పిలిపించి మాట్లాడలేదు. నాణ్యత పరీక్షలు జరపాలని ఎమ్మెల్యే నిర్వహించడంతో, బుగ్గన చేసిన మోసం పర్సెంటేజీలు చెప్పడానికి వారే వస్తున్నారు. వారు వచ్చి కలిసి వెళ్లినంత మాత్రాన జరిగిన తప్పులను అవినీతిని పట్టించుకోమని బుగ్గన అనుకుంటే పొరపాటే అని తప్పు చేసిన వారు ఎవరైనా వదిలే ప్రశ్న లేదు, బుగ్గన అబద్ధాలు, పిట్ట కథలు చెప్పడం. మానేసి గత ఐదేళ్ల కాలంలో ఆయన చేసిన, అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరించి క్షమాపణలు కోరితే జనం కనికరిస్తారేమో ప్రయత్నించా లని సూచిస్తున్నాం, గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధి పేరుతో ప్రజల సొమ్మును ప్రభుత్వ భూములను, కాజేసిన అంశాలన్నిటిపై విచారణ తరిపి దోషులకు శిక్షలు ఖాయం. జైలుకు వెళ్లడానికి బుగ్గన ఆయన అనుచరులు సిద్ధంగా ఉండాలి. అని మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పోలు రాఘవ రెడ్డి, తిరుమలేష్ చౌదరి, భీమేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జాకిరిల్లా బేగ్ , షేక్షావలి చౌదరి, మండల నాయకులు, ఉన్నారు.

# ఘనంగా నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం..




**ఆర్ట్స్ కాలేజి నుంచి కంబాల చెరువు వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ..**

**మనం ఎక్కడి నుంచి వచ్చాం అన్నది కంటే.. ఏమి సాధించాం అన్నదే ముఖ్యం..**

**ఆదిశగా గిరిజన విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్ తరాలుకు ఆదర్శంగా నిలవాలి..**

**కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, ఆగస్టు 9(ఆంధ్రపత్రిక):** మనం ఎక్కడి నుంచి వచ్చాం అన్న దాని కంటే.. ఏమి సాధించాం అన్నదే ముఖ్యమని, ఆదిశగా గిరిజన విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్ తో తరాలుకు ఆదర్శంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ చౌదరి, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఇంచార్జి జేసీ, డిఆర్ఓ జే. నర్సింహులు, ఆర్డీవో ఇంచార్జ్ శివజ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు కేవన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఆదివాసీలుగా పుట్టిన అనేక మంది ప్రముఖులు అయ్యి చాలా సాధించి, చరిత్రలో వారి కొరకు కొన్ని పేజీలు కేటాయించుకున్నారని, అదే తరహాలో గిరిజన విద్యార్థులైన మీరందరూ లక్ష్యాలు నిర్ణయించుకొని సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గిరిజన విద్యార్థుల చదువుతున్న పాఠశాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, సాధారణ పాఠశాలలోను వారికి మౌలిక సదుపాయాల అందించే దిశగా ఈ ఏడాది ఆచరణ ప్రణాళిక ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు పట్ల ప్రభావితం కాకుండా నిర్దేశించుకున్న లక్ష్యసాధన దిశగా దృష్టి సారిస్తే మంచి ఫలితాలు సాధ్యమై ఉన్నత స్థానాలను అధిరోహించడం జరుగుతుందన్నారు. ధైర్య సాహసాలు గల ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాల్లో ఉంటూ ఏ సమాజం నుంచి మనం వచ్చామో వారిని అభివృద్ధి చేసే దిశగా ఎదగాలని సూచించారు. స్వాతంత్ర సమరయోధులైన బిల్సా ముండ, కొమరం భీమ్ లను మనం గుర్తు చేసుకుని నివాళులర్పించుకుంటున్నామన్నారు. మనం ఎక్కడి నుంచి వచ్చాం అన్నది కంటే.. ఏమి సాధించాం అన్నదే ముఖ్యమని, ఆ దిశగా గిరిజన ప్రాంతంలో పుట్టిన వీరు గాంధీజీ, నెహ్రూ వలె గిరిజన ప్రాంతాల్లోని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వీరిని మనం స్మరించుకుంటున్నమన్నారు. గిరిజనులను సైన్యముగా చేసుకుని అల్లూరి సీతారామరాజు పోరాడారన్నారు. మనిషి జీవితం ఎలా ఉండాలి అనే విధంగా పెద్ద గ్రంథాన్ని రామాయణ రూపంలో మనకు అందించారని వాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ మనమందరం పూర్వికుల వారసులమని, ఆదివాసీలు సంస్కృతి సాంప్రదాయాలకు కట్టుబడి ఉన్నారన్నారు. పోడు వ్యవసాయం చేస్తూ , అటవీ సంపదను రక్షించే వారిని తెలిపారు. ప్రతి దేశంలోని ఆదివాసుల సమస్యలను తెలియ జేసుకునేందుకు ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గిరిజనుల కొరకు కేంద్ర ప్రభుత్వం అందించే వందన్ వికాస్ యోజన పథకం జిల్లాలోను అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. గిరిజన ప్రాంతాల్లో శిశు మరణాల నివారణ కొరకు వైద్య సదుపాయాలు, రవాణా కొరకు రహదారులను నిర్మించే అభివృద్ధి చేపట్టాలన్నారు. గిరిజను ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించే విధంగా కృషి చేయాలన్నారు. స్థానిక శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ అమాయకులైన గిరిజనుల్లో చైతన్యం తెచ్చేందుకు వారి సమస్యలపై గతంలో తాను పోరాటం కూడా చేయడం జరిగిందన్నారు. తాను ప్లానింగ్ బోర్డు సభ్యుడుగా ఉన్నప్పుడు స్వర్గీయ ఎన్టీఆర్ కర్నూలు జిల్లాలోని పాఠశాలలను సందర్శించినప్పుడు విద్యార్థులు పడుతున్న అవస్థలను చూశారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలను ఉన్నత వర్గాలతో సమానం చేసేలా ఎన్టీఆర్ మొట్ట మొదటిగా గిరిజన ఆశ్రమ పాఠశాలను రంపచోడవరం లో ప్రారంభించారన్నారు. ఆంధ్రప్రదేశ్లో 33 గిరిజన తెగలు ఉన్నాయన్నారు. విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యకు 20 లక్షల పైగా వెచ్చిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యత పై దృష్టి సారించి సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండి తోటి వారికి ఆదర్శంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ చదువు వలన మంచి చెడు మధ్య తేడా తెలుసుకునే విచక్షణ జ్ఞానం వస్తుందన్నారు. స్త్రీలు విద్యావంతులుగా ఉన్న ఆ సమాజం అభివృద్ధి చెందు తుందని పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలనలన్నారు. గిరిజన మహిళ ద్రౌపతి ముర్ము భారత రాష్ట్రపతిగా ఉన్నారని వారిని ప్రతి గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు గిరిజన సాంప్రదాయ నృత్య , సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోళ్లు అందించారు. అంతకు ముందు స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణ నుంచి కంబాల చెరువు వరకు నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ ర్యాలీలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ చౌదరి, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, భత్తుల బలరామకృష్ణ, ఎస్పీ కిషోర్, ఇంచార్జి జేసీ, డిఆర్ఓ జీ. నరసింహులు, రాజమండ్రి ఇన్చార్జి ఆర్డీవో కె.ఎల్ . శివజ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు కేవన్ జ్యోతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లి భాస్కర్, సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విశేష పుష్పాల అలంకరణలో కుంకుళ్ళమ్మ



**ద్వారకాతిరుమల,ఆగస్టు 9(ఆంధ్రపత్రిక):** చిన్న వెంకన్న ఆలయాన్నికి ఉపాలయమైన కుంకుళ్ళ మ అమ్మవారి ఆలయంలో క్షేత్ర దేవత కుంకుళ్ళ మ్మ వారిని శుక్రవారం విశేష పుష్పల అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. శ్రావణ మాసం మొదటి శుక్రవారం కావడంతో ఉదయం నుండి మహిళలు పెద్ద ఎత్తున అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించుకున్నారు. కుంకుళ్ళమ్మ అమ్మవారికి అర్చకులు విశేష కుంకు మపూజలు హెూమాలు జరిపి హారతులు సమర్పించారు. శ్రావణమా సంలో అమ్మవారిని దర్శిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయన్న నమ్మకంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఆలయం ప్రాంగణం మహిళా భక్తులతో సందడిగా మారింది.



శుక్రవారం విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ ప్రవాహంలో వచ్చే చేపల కోసం ఎదురుచూస్తున్న పక్షులు..

## మహిళ కళాశాల ఏర్పాటు చేయడం అభినందనీయం

**-మహిళా సాధికారత దిశగా సమాజ దృకోణంలో మార్పు రావాలి**

**- మహిళా సాధికారత ద్వారానే ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాల సాధికారత సాధ్యమవుతుంది**

**- మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు**



**గూడూరు,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):**మహిళలకు ప్రత్యేకంగా కళాశాల ఉండాలని 1980 సంవత్సరంలోనే ప్రముఖ వ్యాపారవేత్త ఆల్లారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ,డాక్టర్ సిఆర్ రెడ్డి ఎంతో కృషి చేసి గూడూరు పట్టణంలో డి.అర్.డబ్ల్యూ మహిళా కళాశాలను స్థాపించి ఎంతో ఉన్నత స్థాయికి కళాశాలను తీసుకురావడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని డిఆర్ డబ్ల్యు కళాశాలలో ఏర్పాటుచేసిన అల్లారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ,డాక్టర్ సిఆర్ రెడ్డి విగ్రహాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ,గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ,ప్రముఖ వైద్యుల సీఎం కే రెడ్డి,పట్టణ ప్రముఖులు కాలేజీ యాజమాన్యం ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ సిఆర్ రెడ్డి జీవిత చరిత్ర గ్రంథాన్ని మాజీ ఉపరాష్ట్రపతి విడుదల చేశారు. పలువురు పట్టణ ప్రముఖులతో మాజీ ఉపరాష్ట్రపతి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ గూడూరు ప్రాంతం నుండి చెన్నైకి వెళ్లి ప్రముఖ వ్యాపారవేత్తగా స్థిరపడిన శ్యామ్ సుందర్ రెడ్డి ప్రజా డాక్టర్ డాక్టర్ సి.ఆర్.రెడ్డి మహిళలు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆలోచనతో 1980 సంవత్సరంలో మహిళల కొరకు ప్రత్యేక కళాశాలను ఎంతో కష్టపడి ఏర్పాటు చేశారని అన్నారు .ఈనాడు కళాశాల రాష్ట్రస్థాయిలో ఎంతో గుర్తింపు పొంది వేలాదిమంది జీవితాలకు ఉన్నత బాట చూపించిందని పేర్కొన్నారు. వీరి విగ్రహాలు ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల ఈతరం రాబోయే తరాల వారికి స్ఫూర్తిని ఇస్తుందని అన్నారు. మహిళలు చదువుకోవడం వల్ల కుటుంబం ఎంత అభివృద్ధి చెందుతుందని డాక్టర్ సిఆర్ రెడ్డి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని వారికి తోచిన సహాయ కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు.అనంతరం గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ సి ఆర్ రెడ్డి గూడూరు కె ఒక బ్రాండ్ అని ఆ మహానుభావుడు మహిళల కొరకు డి.అర్. డబ్ల్యూ కళాశాలను స్థాపించి గూడూరుకు ఎంతో గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ఆ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. కళాశాల ఇంకా మరి ఎంతో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీఎం కే రెడ్డి , మెహర్ మని, డాక్టర్ జనార్ధన్ రెడ్డి,డాక్టర్ రోహిణి ,హనుమంతరావు ,తదితరులు పాల్గొన్నారు. .











ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నృత్యాలు చేస్తున్న వివిధ గిరిజన సంఘాల ప్రజలు...

ఆంధ్రపత్రిక ఫోటోలు: సిహెచ్.విజయభాస్కర్






# కానరాని మార్పు

శ్రీవారికి విరాళాల వెల్లువ... దాతలకు నిరాశే వెల్లువ....

**తిరుమల, (ఆంధ్రపత్రిక):** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధికి కుల, మత, వర్ణ విబేధం లేకుండా అన్ని తరగతుల ప్రజలు భక్తిభావంతో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించి, వారి వారి శక్తికి తగ్గట్టు హుండీలో కానుకలు సమర్పించుకుంటారు. కొందరు స్వామి వారికి బహిరంగంగా లక్ష రూపాయల నుంచి కోట్ల రూపాయల వరకు విరాళాలను నిత్యం అందిస్తుంటారు. కొందరు స్వామి వారికి చెల్లించే సొమ్మును ఎవ్వరికీ తెలియకుండా, గుట్టుచప్పుడు కాకుండా నోట్ల కట్టలను శ్రీవారి హుండీలో వేస్తారు. ఉదయం శ్రీవారికి జరిగే సుప్రభాతం, తోమాల, అర్చన సేవలలో ఈ నోట్ల కట్టలు ఎక్కువగా హుండీలో పడుతుంటాయి. వ్యాపారంలో స్వామికి కేటాయించిన వాటాగా హుండీలో నోట్ల కట్టలను సమర్పిస్తారని ప్రతీతి. శ్రీవారికి విరాళాలు అందించేందుకు తిరుమలలో దాతల కోసం ప్రత్యేక భవనం ఏర్పాటు చేశారు. ఇందులో దాతల విరాళాలను చెక్కు, డ్రాఫ్ట్ రూపంలో వారికి తోచిన ట్రస్టు మీద విరాళంను అందిస్తున్నారు. పెద్ద మొత్తంలో శ్రీవారికి విరాళాలు ఇచ్చే దాతలు (10 లక్షలు, కోటి రూపాయలు) టిటిడి ఉన్నతాధికారుల చేతుల మీదుగా విరాళాలను అందిస్తుంటారు. ఇలా విరాళాలు సమర్పించిన మొత్తం టిటిడికి సాలీనా 600 నుండి 700 కోట్ల రూపాయల వరకు వస్తుందని అంచనా.



ఇలా టిటిడి వద్ద సుమారు 10 వేల కోట్ల రూపాయలకు పైగా విరాళాలు అందినట్లు భోగట్ట. ఈ దాతలు విరాళాలు అందిన మొత్తం మీద వచ్చే వడ్డీతో శ్రీవారి ట్రస్టుల నిర్వహణ బాధ్యత టిటిడి చేపట్టింది. టిటిడిలో 11 ట్రస్టులు ఉన్నాయి. ఇదిలా ఉంటే టిటిడికి విరాళాలు అందించిన దాతలకు టిటిడి కొన్ని సదుపాయాలను అందజేస్తుంది. అయితే కొందరు టిటిడి అధికారులు స్వామి వారికి విరాళాలు అయితే ఇచ్చారు గానీ మాకేంటి అన్న ప్రశ్న కొందరు అధికారుల నుంచి వినిపిస్తున్నది. కాగా, కోటి రూపాయలు ఆపై విరాళం ఇచ్చిన దాతకు ఐదుగురు కుటుంబ సభ్యులకు సాలీనా 3 రోజులు సుప్రభాతం, 3 రోజులు విరామ సమయంలో ప్రొటోకాల్ స్వామి దర్శనం, నాలుగు సార్లు సుపథం గుండా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అనుమతిస్తారు. ఇదిగాక సాలీనా 3 వేల రూపాయలు అద్దె గదిని మూడు సార్లు ఉచితంగా పొందవచ్చును. వారికి శేష వస్త్రంతోపాటు 10 పెద్ద లడ్డూలు, 20 చిన్న లడ్డూలు సాలీనా ఒక సారి మాత్రమే టిటిడి దాతకు అందిస్తుంది. ఇక 10 లక్షల రూపాయలు, ఆపై విరాళంగా అందించిన దాతకు 3 సార్లు విఐపి విరామ సమయంలో ఐదుగురి దర్శనం, శేష వస్త్రంతోపాటు 20 చిన్న లడ్డూలు, 1000 రూపాయల అద్దె గదిని మూడు రోజులపాటు ఉచితంగా కేటాయిస్తారు. లక్ష రూపాయలు, ఆపై 10 లక్షలు విరాళం అందించిన దాతకు సాలీనా 5 మందికి ఒక సారి సుపథం మార్గం గుండా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. వారికి శేష వస్త్రంతోపాటు 20 చిన్న లడ్డూలు ఇస్తారు. ఇప్పటి వరకు సుమారు 35 వేలకు మందికి పైగా దాతలు శ్రీవారికి విరాళాలు అందించినట్లు తెలుస్తోంది. 11 ట్రస్టులలో ఏ ట్రస్టు దాతకు ఇష్టమో ఆ ట్రస్టు పేరు మీద దాతలు విరాళాలను చెక్కు, డ్రాఫ్ట్ మరియు యుపిఐ ద్వారా టిటిడి ఇఓ, తిరుపతి పేరున అందించవలసి ఉంటుంది. ఒక్క అన్నదానం ట్రస్టుకు సుమారు 2200 కోట్ల రూపాయలకు పైగా విరాళాలు సమకూరినట్లు తెలిసింది. అయితే విరాళాలు అందించిన దాతలకు విరాళం ఇచ్చినప్పుడు కోటి రూపా యల దాతకు మరియు 10 లక్షల రూపాయలు లోపు విరాళం ఇచ్చిన దాతకు ఆ రోజు ప్రత్యేకంగా దర్శనం కల్పిస్తారు.

తదుపరి దాతల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం లేదని కొందరు దాతలు తమ అభిప్రాయాలను చెప్పారు. ప్రస్తుతం దాతలు ఇచ్చిన మొత్తాన్ని ఆన్‌లైన్ దాతల పేరును రిజిష్టర్ కాబడుతున్నది. ఆన్‌లైన్‌లోనే వారు వసతి, దర్శనం, ప్రసాదంకు ముందస్తుగా బుక్‌చేసుకోవచ్చును. ఉగాది, సంక్రాంతి, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, ముఖ్యమైన పర్వదినాలలో తమకు శ్రీవారి దర్శనానికి టిక్కెట్టు దొరకడం లేదని పలువురు దాతలు వాపోతు న్నారు. కోటి రూపాయలు విరాళం ఇచ్చినప్పటికీ ప్రొటోకాల్ దర్శనం ఏర్పాటు చేస్తున్నారని, వారి వెంట అటెండర్ లేకపోవడంతో సన్నిధిలో నెట్టివేతలకు గురవుతున్నామని, తాము కోటి రూపాయలు విరాళం ఇచ్చామని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నట్లు దాతలు వాపోయారు. 10 లక్షల రూపాయలు ఇచ్చిన దాతలకు ఇదే పరిస్థితి నేడు కనపడుతున్నది. ఇదిలా ఉంటే విరాళాలను డిడి, చెక్కు రూపంలో కాకుండా వస్తు రూపేణ ఇచ్చిన దాతల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అత్యంత విలువైన వస్తువు విరా ళంగా ఇచ్చిన దాతకు ఆ రోజు చక్కగా దర్శనం, వసతి టిటిడి కల్పిస్తారు. తదుపరి వారి గురించి పట్టించుకోరు. అంతేకాకుండా వారు స్వామి వారికి ఇచ్చిన వస్తు మరమ్మతులు, పనితనం విధానం గురించి దానిని ఉపయో గించే సిబ్బందికి సరైన అవగాహన లేకపోవడంతో దాతలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఇచ్చిన వస్తువులు ఆలనా, పాలనా లేకపోవడంతో పనికిరాకుం డా పోతున్నాయి. కాగా, జగన్మోహన్‌రెడ్డి హయాంలో భక్తుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన పథకం శ్రీవాణి ఆలయ నిర్మాణ ట్రస్టు విజయవంతంగా నడుస్తు న్నది. ఒక్కొక్క భక్తుడు టిటిడి 10 వేల రూపాయలు విరాళంగా అందిస్తే భక్తునికి మరుసటి రోజు ఉదయం విరామ సమయంలో శ్రీవారి దర్శనం కల్పిస్తారు. ఆళ్వార్ కులశేఖర గడప దగ్గరకు వెళ్లి స్వామి వారిని నేత్రానం దకరంగా దర్శించుకోవచ్చు. 10 వేల రూపాయలు విరాళం ఇచ్చిన దాత దర్శనం కోసం 500 రూపాయలు టిక్కెట్‌కు అదనంగా చెల్లించవలసి ఉంది. ప్రస్తుతం ఈ పథకం ద్వారా ప్రతి రోజూ సుమారు 1500 నుండి 2000 మంది వరకు భక్తులు శ్రీవారిని దర్శిస్తుంటారు. మొదటగా ఈ పథకం ప్రవేశపెట్టినప్పుడు భక్తునికి స్వామి వారి గడప వద్ద తీర్థం చటారి ఇచ్చేవారు. రద్దీ పెరిగే కొద్దీ తీర్థం, చటారి కొంత దూరం(సన్నిధి)లో ఇస్తారు. దర్శన సమయంలో భక్తునకు ప్రసాదంగా అరిటిపండును అందిస్తున్నారు. ఈ దర్శనంలో కూడా ఒక్కొక్క సందర్భంలో దాతలు నెట్టివేతలకు గురవుతున్నా రు. ఇందు గురించి టిటిడి అధికారులు శ్రద్ధ గైకొనాల్సి ఉంది. శ్రీవాణి ట్రస్టు దాతల నుండి సాలీనా 700 కోట్ల రూపాయలు టిటిడికి రాబడి వస్తుందని అంచనా. దాతలు కూడా శ్రీవారి భక్తులే. దాతలకు సరైన సహకారం లేని కారణంగా దాతలు ఇచ్చే విరాళాలు షిర్డీ, ఇతర ఆలయాలకు తరలిపోతున్నట్లు తెలుస్తోంది.

## టిటిడికి భక్తుల సూచనలు...

- 'దాతలకు దర్శన విషయంలో టిటిడి అధికారులు ప్రత్యేక శ్రద్ధ గైకొనాలి.
- 'సర్వదర్శనానికి బయట గంటల తరబడి క్యూలైన్‌లో వేచివుండకుండా భక్తులను వైకుంఠ క్యూకాంప్లెక్స్ షెడ్‌లోకి అనుమతించాలి.
- 'వివిఐపి ప్రొటోకాల్ దర్శనాలను సాధ్యమైనంత వరకు తగ్గించాలి. వాటి స్థానంలో సుపథం మార్గం ద్వారా దర్శనం చేపట్టాలి.
- 'భక్తులకు త్వరితగతిన వసతి సౌకర్యం కల్పించడం పట్ల అధికారులు శ్రద్ధ గైకొనాలి.
- 'తిరుమలకు సందర్శించిన భక్తులకు సరిపడ లడ్డూలతోపాటు శ్రీవారి నైవేద్య ప్రసాదాలను విక్రయించాలి.
- 'శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులు ఆలయంలో వెండి వాకిలి వద్ద నెట్టివేతలకు గురికాకుండా క్యూలైన్లలో మార్పులు చేయాలి.
- తిరుమలకు విచ్చేసే ప్రతి భక్తుడు శ్రీవారి హుండీలో వేసే కానుకలతో టిటిడి ఉద్యోగులకు జీతభత్యాలు లభిస్తాయి.

ఈ విషయాన్ని ఉద్యోగులు గ్రహించి, భక్తులతో సేవాభావంగా మెలగాలి.

భక్తులు తమ అభిప్రాయాలను పత్రికాముఖంగా ప్రభుత్వానికి, టిటిడి అధికారులు తెలియజేసేందుకు ఈ వ్యాసం ధారావాహికంగా ప్రచురించడం జరిగింది. ఇందులో టిటిడి సంస్థను గాని, అందులో పనిచేసే ఉద్యోగస్థులను గాని కించపరచలేదు. పాఠకులు గమనించ మనవి.... సమాప్తం.



విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ డా. జి.సృజన..

# ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెంచండి



### అధికారులకు మంత్రి లోకేశ్ ఆదేశం

**అమరావతి,ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక):** నాణ్యమైన విద్యాబోధనతో ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెంచాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సహకారంతో అమలవుతున్న సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ ఫార్మేషన్ "సాల్ట్" ప్రాజెక్టు అమలు తీరుపై శుక్రవారం నాడు పాఠశాల విద్య అధికారులు, సంబంధిత ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సమావేశంలో అధికారులతో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు. అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను కల్పించాలని.. మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి లోకేష్ వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొం దించాలని సూచించారు. అన్ని స్కూళ్లలో ఇంటర్ నెట్ తప్పని సరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సహా అందరం మోడల్ పీటీఎం సమావేశాలకు హాజరవుతామని వెల్లడించారు.

జగన్ ప్రభుత్వం వేలకోట్లు వెచ్చిస్తే 2లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఎలా తగ్గారు? అని ప్రశ్నించారు.




### 15న అన్న క్యాంటీన్ల ప్రారంభం

# పనులను పూర్తి చేయండి

**విజయవాడ, ఆగస్టు 9(ఆంధ్రపత్రిక):** నిరుపేదలకు తక్కువ ధరకే భోజనాన్ని అందించే అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. ఈనెల 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను లాంచనంగా ప్రారంభించనున్న దృష్ట్యా నగరంలో ప్రారంభించే అన్న క్యాంటీన్ల నిర్వహణ పనులను రేపటికల్ల పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు. దీనిలో భాగంగా వన్డేన్ గాంధీ పార్కు వద్ద, అలంకార్ ధర్నా చౌక్ వద్ద అన్న క్యాంటీన్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన నగరపాలక సంస్థ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర, ఆర్డివో బిహెచ్ భవానీ శంకర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధం చేయాలని కలెక్టర్ జి. సృజన అధికారులను ఆదేశించారు.



### నాగమానసాదేవి మందిరంలో నాగపంచమి

# ప్రత్యేక పూజలు



**విజయవాడ, (గవర్నర్‌పేట) ఆగస్టు 9(ఆంధ్రపత్రిక):** నాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం లెనిన్ సెంటర్లో ఓం శ్రీషిర్డి నాగసాయి బాబా, నాగమానసా దేవి మందిరంలో నాగమానసా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు మందిరాన్ని సందర్శించి జంట నాగుల విగ్రహాలకు పాలతో అభిషేకాలు నిర్వహించి పండ్లు, పసుపు, కుంకుమ సమర్పించారు. మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో హారతి కార్యక్రమం జరిగింది. భక్తులకు ప్రసాదవితరణ నిర్వహించారు.

### విదేశీ వుద్యోగాల పేరిట దళారుల మోసాలను

# అరికట్టాలి

### - పార్లమెంటులో కోరిన మాగుంట



**ఒంగోలు, ఆగస్టు 7 (ఆంధ్రపత్రిక):** ప్రస్తుతం జరుగుచున్న పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుచూ మన దేశం నుండి ఇతర దేశాలకు ఉపాధి-ఉద్యోగాల కోరకు వెళ్ళే ప్రజలను ఆయా దేశాలకు పెంపే ఏర్పాటులో మన దళారులు కొందరు చేసే మోసాలు మరియు సైబర్ సంబందిత అక్రమ రవాణాలతో, ఇతర దేశాలలో వారు ఎన్నో ఇబ్బందు లకు గురగుచున్నారని తెలిపారు. ఆ విధంగా ఒక మిడిల్ ఈస్ట్ దేశంలో మన రాష్ట్రానికి చెందిన కొంత మంది దళారులుచే మోసగించబడి, విపరీత బాధలకు గురై, తిరిగి రాష్ట్రానికి చేర్చమని ఇటీవల చేసిన అభ్యర్థ నపై, మన రాష్ట్ర మంత్రివర్యులు, నారా లోకేష్ చొరవ మరియు అభ్యర్ధనతో కేంద్రం వారిని మన రాష్ట్రాని కి సురక్షితంగా చేర్చినందుకు ఆయన కేంద్ర ప్రభుత్వానికి కృత్ఙతలు తెలియజేశారని తెలిపారు. కనుక, అలాంటి దళారుల మోసాలు మరల జరుగకుండుటకు కేంద్రం నిర్దిష్ట చర్యలు గురించి విదేశీ వ్యవహా రాల శాఖ మంత్రిని కోరినారు. దానికి కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి, జయశంకర్ సమాధాన మిస్తూ, మిడిల్ ఈస్ట్ దేశాలకు వెళ్లి మోసపోయినవారి సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ ముందున్నదని, తరువాత కర్నాటక, కేరళ, పంజాబ్, రాజస్తాన్, తమిళనాడు, తెలంగాణా తదితర రాష్ట్రాలు వున్నాయని తెలుపుతూ, ఇలాంటి మోసాలు దళారులనుండి అరికట్టదమనేది కేంద్ర-రాష్ట్రాల ఉమ్మడి చర్య అని, మోసాల చేసిన దళారుల గురించి తెలిపరచిన వెంటనే వారిపై కటిన చర్యలు తప్పక కేంద్రం తీసుకుంటుందని కేంద్ర మంత్రి మాగుంట శ్రీనివాసులురెడ్డికి సమాధానమిచ్చారు.

### ఆదివాసీలకు

# బొండా జగన్మోహనరావు శుభాకాంక్షలు




**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 9, (ఆంధ్రపత్రిక):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు 'గిరిజన గీతశిల్పి' బొండా జగన్మోహనరావు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా అతి పురాతనమైన బొండా జాతి ఆదివాసీలకు సంబంధించిన చిత్రాన్ని ఆయన అందచేసారు. ఈ సందర్భంగా బొండా జగన్మోహనరావు మాట్లాడుతు నాగరిక ప్రపంచానికి దూరంగా కొండాకోనల్లో బ్రతుకుతున్న ఆదివాసీలకు ప్రభుత్వపరంగా సహాయసహకారాలను అందచేయాల్సిన అవసరం వుందన్నారు. వారికి కూడా విద్య, వైద్యం తదితర సదుపాయాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తిచేసారు.

గిరిజనుల జీవనవిధానాన్ని నాగరిక ప్రపంచానికి తెలియచేయాలన్న తపనతోనే తాను గిరిజనుల జీవితాలపై వందలాది చిత్రాలను వేయడం జరిగిందన్నారు. గిరిజనుల పట్ల నాగరిక ప్రపంచం సానుకూల దృక్ఫధంతో వ్యవహరించాలని ఆయన కోరారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com